కర్నూలు | నంద్యాల
వార్త
15 మే 2025 గురువారం పేజీలు 4

## కాబోయే వధూవరులకు బంగారు పుస్తేలు, పట్టువస్త్రాలు



**కర్నూలు విద్య, మే 14, ప్రభాతవార్త:** రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని మే 16న వివాహం చేసుకుంటున్న జంటలకు బుధవారం టీజీ స్వగృహంలో బంగారు పుస్తేలు, పట్టు వస్త్రాలు, బంగారు తాళిబొట్టులు, కాలిమెట్టెలు పంపిణీ చేశారు. హిందూ ముస్లీం, క్రైస్తవ సాంప్రదాయాల ప్రకారం 75 జంటలు మే 16న వివాహంతో ఒక్కటి కానున్నారు. వీరందరికి మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ సతీమణి శ్రీమతి రాజ్యలక్ష్మీ, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ బరత్ సతీమణి శిల్పా భరత్, శ్రీమతి మౌర్యలు ఈకార్యక్రమానికి హాజరయి నూతన వధూవరులకు పట్టువస్త్రాలు,పంపిణి చేశారు. ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడ మే 16న ఒక్కటయ్యే వారికి తమ కుటుంబం నుంచి సహాయ సహకారాలు ఉంటాయని వారు తెలిపారు. ఈసారి వివాహం చేసుకున్న వారికి ఒక్కొక్క జంటకు తాళిబొట్టు పట్టు వస్త్రాలతో పాటు రూ.80 వేలు నగదు కూడ అందజేస్తున్నారు. భవిష్యత్తులో కూడ ఈకార్యక్రమం ఇలాగే కొనసాగుతుందని టీజీ కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

## వేసవి క్రీడాశిక్షణ శిబిరాలకు కిట్లు పంపిణీ

**-మే31వతేదీవరకు వేసవి క్రీడాశిక్షణ శిబిరాల నిర్వహణ**
**-8-14 సంవత్సరాల విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత శిక్షణ**
**-జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**

**నంద్యాల మే 13, ప్రభాతవార్త ప్రతినిధి**

వేసవి క్రీడా శిక్షణా శిబిరాలకు అవసరమైన కిట్లను పంపిణీ చేశామని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో వేసవి క్రీడాశిక్షణా శిబిరాలకు అవసరమైన కిట్లను ఆమె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అభివృద్ధి శాఖ అధికారి ఎం.ఎన్‌వి.రాజు, శిక్షకులు, క్యాంపుకోచ్‌లు, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం శాప్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 50వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రీడా శిక్షణ శిబిరాల ద్వారా 8నుంచి 14 సంవత్సరాల చిన్నారులకు ఉచితంగా శిక్షణను ఇచ్చి వారిలో ఉన్న క్రీడాస్ఫూర్తిని వెలికి తీసే అవకాశముంటుందన్నారు. ఇందుకు గాను క్రీడాశిక్షణ శిబిరాలకు వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటన్, యోగ, తైకా ్వండో, బాక్సింగ్, కబడ్డీ, కోకో, అర్చరీ కిట్లను పంపిణీ చేశామన్నారు. అదే విధంగా ప్రతిశిక్షణా శిబిరానికి రూ.5వేల విలువగల క్రీడా కిట్లు, క్యాంపు ఇంచార్జి గౌరవవేతనం రూ.1500, క్యాంపు నిర్వహణమొత్తం రూ.500 మొత్తంగా 50క్రీడాశిక్షణా శిబిరాలకు రూ.3.50లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ శిక్షణ శిబిరాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో ప్రతే ్యక శిక్షణ ఇస్తారన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో శిక్షణ తీసుకోవాలన్న ఆసక్తి గల విద్యార్థినీ విద్యార్థులు క్రీడాయాప్ ద్వారా నమోదు



# రైతుల ఇళ్ల దగ్గరకే.. డెలివరి చేస్తున్న.. పత్తి విత్తనాలు..!

మరో పది రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతోంది.. ఈ సీజన్‌లోనైన తాము కన్న కలలను సాకారం చేసుకోవాలనే గంపెడు ఆశలతో విత్తన సాగుకు అన్నదాత సమాయత్తం అవుతుండగా ... ఇదే తరహాలోనే విత్తన సాగును ఆసరాగ చేసుకున్న నకిలీ విత్తన వ్యాపారులతో పాటు .. మార్కెట్లో పలు రకాల విత్తనాల కంపెనీల పేరుతో రైతులను నిలువునా మోసం చేసేందుకు రైతుల ముంగిటకే పోటా పోటీగా విత్తనాలను డెలివరి చేస్తున్నడం గమనార్హం. ఇలా రైతుల ఇళ్ల దగ్గరకే అందించే విత్తనాలు ఏవి నకిలో .. ఏవి నాణ్యత గలదో తెలియక వ్యాపారులు చెప్పే మయా మాటలకు వారిచ్చే ధరకలకు మోసపోయి వాటిని తీసుకుంటున్నట్లు సమాచారం.

- ఏటా నకిలీ విత్తనాలతో మోసపోతున్న రైతులు
- కొరవడిన వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ
- కంపెనీల ప్రచారాలతో అయోమయోంలో అన్నదాత
- నకిలీ పత్తి విత్తనాలపై సమాచారం ఇవ్వండి

- వ్యవసాయ అధికారి రవిప్రకాష్





**కోడుమూరు,మే 14, ప్రభాతవార్త :** రైతులు తీసుకున్న పత్తి విత్తనాల ప్యాకెట్లపై నాణ్యత గత కంపెనీల ముద్రతో ఉన్న ప్యాకెట్ల మాదిరిగా ఉండడంతో రైతులు వాటిని నమ్మి తీసుకుంటున్నారని తెలిసింది. ఇలాంటి వాటిపై ప్రభుత్వ పరంగా పర్యవేక్షణలు,డీలర్ల దుకాణాలపై తనిఖీలు,గ్రామాలల్లో నకిలీ విత్తనాలను విక్రయించే వాటిపై నిఘా కొరవడడం వల్ల రైతులు మోసపోయే పరిస్థితులు ఏర్పడడం శోచనీయం. ఈ ప్రాంతంలో ప్రతి ఏటా ఇక్కడి రైతులు పత్తి సాగు పంటలను విరివిగా సాగు చేసుకుంటున్నారు. దీనిని అసరాగ చేసుకున్న పత్తి విత్తనాల వ్యాపారాలు రైతులకు నకిలీ విత్తనాలను అంటగట్టి వారు సొమ్ము చేసుకుంటున్నారు కానీ రైతులు మాత్రం ఆ విత్తన సాగు వల్ల ఆశించిన దిగుబడులు రాక ప్రతి ఏటా పెద్ద నష్ట పోతున్నారన్న విమర్శలు సర్వత్ర వ్యక్తం అవుతున్న విషయం తెలిసిందే. పంటల సీజన్ రాకతో నకిలీ విత్తన వ్యాపారులతో పాటు మారు మూల కుగ్రామాలకు సైతం పలురకాల విత్తనాల కంపెనీల ప్రచారాలు కూడా విస్తృతంగా చేసుకుంటున్నాయి. ఈ ప్రచారాలతో రైతులు సాగు చేసుకునే పంటలకు వినియోగించే విత్తనాలపై సరైన అవగాహన లేక ఆ కంపెనీల ప్రచారాల మోజుపడి వాటిని విత్తుకొని మోసపోయిన పరిస్థితులు కూడా ఉన్నాయనే విషయం తెలిసిందే. ఏది ఎమైన ఖరీఫ్ సీజన్ వచ్చిందంటే విత్తన సాగుకు రైతులంతా ఏ విధంగా సిద్ధం అవుతారో అదే రీతిలోనే విత్తన వ్యాపారులంతా వారి వ్యాపారాలను పెంచుకునేందుకు పోటీ పోటీగా విక్రయాలకు చేసుకునేందుకు సర్వం సిద్ధం చేసుకుంటున్నారు.

**నకిలీ పత్తి విత్తనాలకు కేంద్రంగా మారిన అమడగుంట్ల :** ప్రతి ఏటా ఖరీఫ్ సీజన్ వచ్చిందంటే నకిలీ పత్తి విత్తనాలకు కేంద్రంగా అమడగుంట్ల గ్రామంగా మారిందన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ గ్రామంలో ప్రతి ఏటా పత్తి విత్తన పంటలను విరివిగా సాగు చేసుకుంటున్న విషయం ఇక్కడున్న వ్యవసాయ అధికారులందరికీ తెలిసిందే. ఈ పంటలను సాగు చేసుకున్న రైతులు తప్పని సరిగా ప్రభుత్వం సూచించిన వ్యవసాయ మార్కెట్లకు అప్పగించాల్సి ఉంది. అయితే ఈ మార్కెట్ల ద్వారా ఆశించే లాభాలు రాక పోవడంతో వారి విత్తనాలను వారే రైతులకు విక్రయిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఇలా ఈ గ్రామంలో ఎంతో కాలం నుంచి నకిలీ పత్తి విత్తనాల వ్యాపారాలు గట్టు చప్పుడు కాకుండా సాగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

**నకిలీ విత్తనాల విక్రయాలపై సమాచారం ఇవ్వండి :** కోడుమూరు మండలంలో...

• వివరాలు 2లో

## వాహనదారులు రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ఎమ్మిగనూరు డీయస్పీ ఉపేంద్రబాబు**

**కౌతాళం, మే14, ప్రభాతవార్త;** వాహనదారులు రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మిగనూరు డీయస్పీ ఉపేంద్రబాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఫ్యాక్షన్ గ్రామమైన నదిచాగి గ్రామంలో ప్రజలకు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీయస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల కూడా ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. మొబైల్ ఫోన్‌లకు వచ్చే ఓటీపీలను, తెలియని లింక్‌లను ఓపెన్ చేయరాదన్నారు. బ్యాంకు ఖాతా వివరాలను ఫోన్‌ల ద్వారా అడిగితే ఎవరికీ చెప్పవద్దన్నారు. గ్రామాల్లోని ప్రజలు ప్రశాంతమైన జీవనాన్ని గడపాలన్నారు. అల్లర్లు, గొడవలకు పోరాదని, పిల్లలను బాగా చదివించుకోవాలని సూచించారు. ఈయన వెంట కౌతాళం సీఐ అశోక్‌కుమార్, పోలీసులు ఉన్నారు.



## జాతీయ వైద్య కమిషన్‌కు మెడికల్ అడ్వయిజరి కౌన్సిల్ సభ్యులుగా డా.పి.చంద్రశేఖర్



**కర్నూలు హాస్పిటల్. మే 14, ప్రభాతవార్త:** జాతీయ వైద్యకమిషనర్‌కు రాష్ట్రం తరుపున మెడికల్ అడ్వైజరి కౌన్సిల్‌లో సభ్యులుగా డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్శిటి అఫ్ హెల్త్ సైన్సెన్స్ వైస్ చాను ్సలర్ డాక్టర్ పి చంద్రశేఖర్‌ని నియమిస్తు ఉత్తర్వులు జారీచేశారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆరోగ్య వైద్య మరియు కుటుంబ సంక్షేమశాఖ ఏపీ సెక్రెటరియేట్ వెలగపూడి అమరావతి మేరకు నియమించడం జరిగింది. మెడికల్ అడ్వైజరీ కౌన్సిల్ అఫ్ క్లాస్ కింద ఉపదేశ మండలిలో సభ్యునిగా డాక్టర్ ఎన్‌టిఆర్ యుహెచ్ఎస్ మాజీ వైస్ ఛాన్సులర్ డాక్టర్ బాబ్జి స్థానంలో డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్శిటి అఫ్ హెల్త్ సైన్సెస్ ఆంధ్రప్రదేశ్ వైస్ ఛాన్సులర్ డాక్టర్ పి చంద్రశేఖర్‌కు జాతీయ వైద్య కమిషన్‌కు సభ్యులుగా నామినెట్ చేస్తు ఉత్తర్వులు జారీచేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన 38మందిపై కేసులు

**నంద్యాల, మే 14, ప్రభాతవార్త ప్రతినిధి** శాంతిభద్రతల పరిరక్షణ, నేరనివారణ లక్ష్య ంగా జిల్లాలో విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. గడిచిన 48గంటల్లో డ్రంక్ అండ్ డ్రైవ్‌చేసిన 38మందిపై కేసులు నమోదు చేశారు. బహిరంగంగా మద్యం సేవిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తున్న 136మందిపై కేసులు నమోదుచేశారు. ప్రజలను అప్రమత్తం చేస్తూ సైబర్‌నేరాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. జిల్లా ఎస్‌పి అధిరాజ్‌సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలో రోడ్డుప్రమాదాల నియ ంత్రణకు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా గత రెండురోజులుగా తనిఖీలను ముమ్మరంచేశారు. మద్యం విక్రయిస్తున్న ముగ్గురిపై కేసులు నమోదుతోపాటు 30లీటర్ల నాటు సారా, 39క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. మోటారు వాహన చట్టాన్ని ఉల్లంఘించిన 599మందికి రూ.4,62,265జరిమానా, 131మంది నుంచి రూ.64,210 జరిమానాను రికవరీ చేశారు. నేరనియంత్రణే లక్ష్యంగా 136మందిపై కేసులు నమోదు చేశారు. రాత్రివేళల్లో అనవసరంగా తిరిగే వారిపై నిఘా ఉంచడంతో పాటు అనుమానితుల వేలిముద్రలు తీసుకుని రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు, గొడవలకు అడ్డుకట్టవేయడంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకుంటున్నారు. అర్ధరాత్రి దాటాక తెల్లవారు ఝాము వరకు జాతీయరహదారిపై వెళ్తున్న లారీలు, తదితర వాహనాలను ఆపి పేష్‌వాష్ అండ్ గో కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్డుప్రమాదం జరిగితే 100, 112 నెంబర్లకు, సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లాఎస్‌పి విజ్ఞప్తి చేస్తున్నారు.



## నిరుపేదల సొంతింటి కల నెరవేరుస్తాం

: ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**నందికొట్కూరుటౌన్, మే 14, ప్రభాతవార్త :** నిరుపేదల సొంతింటి కల నెరవేరుస్తామని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మండలంలోని కొణిదేల గ్రామంలో బుధవారం పలువురు లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామాల్లో ఇళ్ల లేని లబ్ధిదారులను గుర్తించి వారికి ఇళ్ల పట్టాలు అందజేస్తామని మాట ఇచ్చామని, ఇచ్చిన మాట మేరకు కొణిదేల గ్రామంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేస్తున్నామన్నారు. గ్రామంలో ఇళ్లు లేని ప్రతి కుటుంబానికి పక్కాగృహాలు కూడా మంజూరు చేసి వారి కల నేరవేర్చే బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా చేస్తుందని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల అధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకెళ్తుందన్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బన్నెల నిశాంత్‌కు మంజూరు అయిన రూ.1,02,620ల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే గిత్తా జయసూర్య కుటుంబీకులకు అందజేశారు. తెదేపా సీనియర్ నాయకుడు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, సీఐ ప్రవీణ్‌కుమార్ రెడ్డి, సర్పంచ్ నవీన్‌కుమార్, నాయకులు ఓబుల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, హరీష రెడ్డి, భాస్కర్ రెడ్డి, రవిబాబు, అనీల్, అచారి, అధికారులు పాల్గొన్నారు.

## గరుఢవాహనంపై శ్రీభూలక్ష్మీచెన్నకేశవస్వామి గ్రామోత్సవం



**అవుకు, మే 14, ప్రభాతవార్త:** పట్టణంలోని కోట వీధి ప్రాంగణంలో కొలువైన శ్రీభూలక్ష్మీ చెన్నకేశవస్వామి తిరునాల మహోత్సవాల్లో భాగంగా మంగళవారం అర్ధరాత్రి నుంచి చెన్నకేశవస్వామి గరుధవాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా బుధవారం తెల్లవారుజాము వరకు స్వామివారి ఊరేగింపు కొనసాగింది. ప్రత్యేకంగా అలంకరించి గరుధవాహనంపై మంగళవాయిద్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులు గోవిందనామస్మరణం మధ్య గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకొని ధన్యులయ్యారు.

# ఈ నెల 17న.. ముఖ్యమంత్రి పర్యటన

- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం
- కర్నూలు. సీ క్యాంపు రైతు బజార్లో కార్యక్రమం
- సెంట్రల్ స్కూల్ పక్కన ప్రజా వేదికలో పీ4 కార్యక్రమం
- ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, మే 14, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 17 వ తేదీన కర్నూలు నగరంలో పర్యటిస్తున్నారని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఆ మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 17 వ తేదీన జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 17 వ తేదీన ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్నారని తెలిపారు. తొలుత ముఖ్యమంత్రి ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారని, అక్కడి నుండి సి క్యాంప్ రైతు బజార్‌లో ముఖ్యమంత్రి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. రైతు బజార్ లో ముఖ్యమంత్రి ఇద్దరు పారిశుధ్య కార్మికులు, ఇద్దరు రైతులతో మాట్లాడతారన్నారు. అనంతరం నగరం లోని కేంద్రీయ విద్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.. ఈ సారి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర థీమ్ " బీట్ ది హీట్" అనే అంశం వల్ల జరుగుతోందన్నారు.. అందుకనుగుణంగా సి క్యాంపు రైతు బజార్ తో పాటు నగరంలో కూడా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సందర్భంగా తగిన పారిశుధ్య చర్యలు చేపట్టాలని కలెక్టర్ మునిసిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రైతు బజార్ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ ఇన్చార్జిగా వ్యవహరిస్తారని, ఆదోని సబ్ కలెక్టర్ సహాయకులుగా ఉంటారని కలెక్టర్ తెలిపారు..ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా సి క్యాంపు రైతు బజార్ లో తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ప్రజా వేదిక లో పి4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో మాట్లాడతారని, అనంతరం ముఖ్య మంత్రి స్పీచ్ కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ..అదేవిధంగా కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ విజన్ ప్లాన్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. 3000 మంది ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొంటారని అందుకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.. వేదిక ఇన్చార్జిగా జెడ్పి సీఈవో వ్యవహరిస్తారన్నారు.. బ్యాక్ డ్రాప్, సీటింగ్ అరేంజ్మెంట్ ఏర్పాట్లు చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. సీఎం పర్యటన సందర్భంగా పోలీస్ శాఖ తగిన బందోబస్త్ ఏర్పాట్లు చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..ప్రజా వేదిక వద్ద బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, ఆర్ అండ్ బి ఎస్ ఈ ని ఆదేశించారు. అదే విధంగా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించేందుకు రెండు పిజిఆర్ఎస్ కౌంటర్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. విద్యుత్ సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ని ఆదేశించారు.. సౌండ్ సిస్టమ్ అరేంజ్మెంట్, ఇంటర్నెట్ కనెక్షన్ లలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు.. ప్రజలకు త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నీ ఆదేశించారు.. మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. మెడికల్ క్యాంప్ లు, ఓ ఆర్ ఎస్, మెడికల్ కిట్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ డిఎమ్హెచ్ఓ ను ఆదేశించారు.. పార్కింగ్ ప్రదేశాలను గుర్తించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఎస్పీ, ఆర్డీఓ, ఆర్ అండ్ బి ఎస్ఈ లను ఆదేశించారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, ఆర్డీవోలు భరత్ నాయక్, సందీప్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు చిరంజీవి, అజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, కొండయ్య, అనురాధ, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అంతకు ముందు కలెక్టర్ పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత తో కలిసి రైతు బజార్, కేంద్రీయ విద్యాలయ పక్కన ప్రజా వేదిక ఏర్పాటు చేసే ప్రాంతాన్ని పరిశీలించారు.. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు.. తీసుకోవలసిన చర్యలపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.. పర్యటనలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు తిక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## స్వచ్ఛ సంకల్పం అంటే.. ఇలా ఉంటుందా?









**నంద్యాల, మే 14, ప్రభాతవార్త ప్రతినిధి** వాతావరణంలో స్వచ్ఛ సంకల్పం అంటే ఇలాగనే.. ఉంటుందా.. అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ప్రభుత్వాలు ఏవైనా స్వచ్ఛ సంకల్పం పేరుతో గ్రామాల్లో పరిశుభ్రత -పచ్చదనం ఉండాలని దిశానిర్దేశం చేస్తాయి. వాటిని అన్నింటిని తుంగలో తొక్కి మూలన పడేస్తే గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితి ఏమిటి అనేది ప్రశ్నార్థకంగా మారింది. మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినా ఒక గ్రామంలో వీధుల వెంట ఉన్న చెత్తను తొలగించి, తరలించ దానికి మూడు చక్రాలబండ్లను గ్రామపంచాయతీకి అందజేశారు. వీటితో పాటు రెండు ఎలక్ట్రికల్ వాహనాలు, ట్రాక్టర్ తొలగించిన చెత్తను తరలించడానికి పంచాయతీకి కేటాయించారు. దాదాపు 12నుంచి 14వరకు చెత్తతరలింపు బండ్లు ఉన్నట్లు తెలుస్తుంది. వీటిలో సగానికి పైగా మూలన పడేసినట్లు సమాచారం. ఒక్కొ దానికి మరమ్మత్తులు చేయించాలంటే అధికంగా వ్యయం అవుతుంది. దానికంటె మరికొంత అదనంగా ఖర్చుచేస్తే కొత్తవి కొనవచ్చుననే భావనతో కాని, పంచాయతీలో నిధులులేక మరమ్మత్తులు చేయించలేక చేతులెత్తేస్తున్నారా అనేది తేలాల్సి ఉంది. దీంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్ని పనిచేస్తున్నాయి, ఎన్ని పనిచేయడం లేదు, వాటి కారణాలపై మండల స్థాయి అధికారులు దృష్టిసారించడం లేదనేది నిర్వివాదాంశంగా మారినట్లు తెలుస్తుంది. చెత్తసేకరణ తరలింపు వాహనాలు మమరమ్మత్తులు చేయించాలని మండల స్థాయి అధికారులు పలుమార్లు ఆదేశాలు జారీచేసినట్లు తెలుస్తుంది. ఇది సాధ్యం అయ్యే పనేనా. . .నిధుల ఎలా సమకూర్చుకోవాలని అనే ప్రశ్నలు తలెత్తినట్లు సమాచారం.

# ఖరీఫ్‌కు సిద్ధమవుతున్న రైతన్న...ముందస్తుగానే రానున్న నైరుతి రుతుపవనాలు

– నకిలీ విత్తనాలపై అధికారులు దృష్టిసారించేరా..?



**పాములపాడు (రూరల్), మే 14, ప్రభాతవార్త:** ఈసంవత్సరం నైరుతి రుతుపవనాలు ముందస్తుగానే రానున్నాయని రైతులు ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్నారు. పాములపాడు మడలంలో మే నెలలో ఒకటిరెండుసార్లు కురిసిన వర్షాలకు పొలాలు అదును కావడంతో పొలాలను చదును చేసుకొని దుక్కిలు దున్ని ఖరీఫ్ సాగుకు సిద్ధంగా ఉన్నారు. ముందస్తుగా రుతుపవనాలు రానున్నాయని తెలిసి ఖరీఫ్ సాగుకు అన్ని సిద్ధం చేసుకుంటున్నారు. గత సంవత్సరంలో అరకొర దిగుబడులు రావడం సరైన గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోవడం, అంతేకాక నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులతో సరైన పంటలు రాక రైతులు తీవ్రంగా నష్టపోయారు. అయినప్పటికిని ఈసంవత్సరం అయినా మంచి పంటలు వస్తాయని ఎంతో ఆశతో భూమిని నమ్ముకొని కోటి ఆశలతో రైతులు ఖరీఫ్‌కు సిద్ధమవుతున్నపరిస్థితి ఉంది... పాములపాడు మండలంలో రైతులు దాదాపు 8,850 హెక్టార్‌లలో ఖరీఫ్ సాగుచేయనున్నారు. వీటిలో ప్రధాన పంటగా దాదాపు 7వేల హెక్టార్‌లలో మొక్కజొన్న పంటను రైతులు పాగుచేయనున్నారు. మిగతా ఇతర పంటలు సోయాబిన్, కంది, మిరప, పత్తి పంటలు కూడ సాగుచేయనున్నారు. గత సంవత్సరంలో మిరపకు సరైన గిటుబాటు లేక రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈసంవత్సరం మిరపపై అంతగా అసక్తిచూపే పరిస్థితి లేదు. పొగాకు పంట కూడ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక అగ్రిమెంట్ తీసుకున్న కంపెనీ వారు కొనక రైతులు చాల తీవ్రంగా నష్టపోయారు. ఈసంవత్సరం అయినా అప్పుల నుండి బయటపడేందుకు మంచి పంటలు వస్తాయని ఆశిస్తు ఖరీఫ్ సాగుకు రైతులు సిద్ధం అవుతున్న పరిస్థితి ఉంది.

వ్యవసాయ అధికారులు నకిలీ విత్తనాలను అరికట్టేరా...? మండల వ్యవసాయ అధికారులు నామమాత్రంగా ప్రభుత్వ పథకాలపై రైతులకు తెలియపరచడమే తప్ప క్షేత్రస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి సరైన అవగాహన కల్పించడం లేదని రైతులు విమర్శిస్తున్నారు. రైతులకు అందించే రాయితీ విత్తనాలు, ఎరువులపై ప్రతిఒక్కరికి తెలిసే విధంగా సమావేశాలు ఏర్పాటుచేసి గ్రామాల్లో తెలియపరచాలని కోరారు. లైసెన్ కలిగిన డీలర్ షాపుల ద్వారానే విత్తనాలు, పురుగు మందులను ఎరువులను అమ్మేవిధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్న పరిస్థితి ఉంది. గత సంవత్సరంలో ఎలాంటి లైసెన్‌లేకుండా గ్రామాల్లోని కొంతమంది వ్యక్తుల ద్వారానే నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులను విక్రయించినట్లు రైతులు వాపోతున్నారు. అరికట్టాల్సిన వ్యసాయ అధికారులు చోద్యం చూసే పరిస్థితి ఉందన్నారు. గత సంవత్సరంలో నకిలీ విత్తనాలు, నకిలీ మందులతో రైతులు నష్టపోయిన పరిస్థితి ఉందని తెలిపారు. ఈఖరీఫ్ సీజన్‌లోనైనా గ్రామాల్లో లైసెన్ లేకుండా విత్తనాలు, ఎరువులను, పురుగు మందులను అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

## వెలుగు ఇంచార్జీ ఏపిఎంగా చంద్రశేఖర్ బాధ్యతలు



**బనగానపల్లె, మే 14, ప్రభాతవార్త:** మండలంలోని పనిచేస్తున్నటువంటి వెలుగు ఏపిఎంగా డా.అడ్డాకుల శ్రీనివాసులు పలు అరోపణలతో జిల్లా ఉన్నతాధికారులు సస్పెన్షన్ చేయడం జరిగింది. అయితే బనగానపల్లె మండలం ఇంచార్జీ ఏపిఎంగా చంద్రశేఖర్‌ను నియమించడం జరిగింది. ఇంచార్జీ ఏపిఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసి బాధ్యగా పనిచేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆయన గుర్తుచేవారు. ముఖ్యంగా వెలుగు కార్యాలయలో మహిళల అభివృద్ధికి అదిక ప్రాధాన్యత ఉంటుందని వారి అభ్యున్నతికి రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషిచేస్తుందని ఆయన చెప్పారు.

## ఈనెల19న గిద్దలూరు ఉపసర్పంచ్ ఎన్నిక

**కోవెలకుంట్ల, మే 14, ప్రభాతవార్త**



సంజామల మండలంలోని గిద్దలూరు ఉపసర్పంచ్‌కు ఈనెల 19న ఎన్నిక నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. ఇందుకు సంబంధించి డిప్యూటీ ఎంపిడిఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాధికారెడి బుధవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ప్రస్తుతం ఉపసర్పంచ్‌గా ఉన్న సులోచన ఏప్రిల్ 16న రాజీనామా చేయడంతో ఎన్నిక నిర్వహిస్తున్నారు. ఈనెల 19న గిద్దలూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహిస్తున్నామని సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొనాలని రాధికారెడ్డి సూచించారు.

## హోంగార్డులకు అండగా ఉంటాం

-కవాతును పర్యవేక్షించిన కమాడెంట్ ఎం.మహేష్‌కుమార్



**నంద్యాల, మే 14, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల జిల్లా ఎస్‌పి అధిరాజ్‌సింగ్‌రాణా ఆదేశాలమేరకు హోంగార్డు కమాడెంట్ ఎం.మహేష్‌కుమార్ బుధవారం హోంగార్డు యూనిట్లను పరిశీలించారు. నంద్యాల జిల్లాకు వచ్చిన సందర్భంగా కవాతును పర్యవేక్షించి వారి గౌరవ వందనం స్వీకరించారు.కవాతును ప్రదర్శించిన 60మంది హోంగార్డులను అభినందించారు. అనంతరం హోంగార్డులకు దర్బార్‌పేరేడ్ నిర్వహించారు.అనంతరం కమాడెంట్ మాట్లాడుతూ హోంగార్డు సంక్షేమానికి జిలా ఎస్‌పి కృషి చేస్తున్నారన్నారు. హోంగార్డుల సంక్షేమానికి పోస్టల్ డిపార్టుమెంటు నందు నంద్యాల జిల్లాలోని ప్రతి ఒక్క హోంగార్డుకు వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీకి సుమారు రూ.3,95,000 అందజేసిన అంశాన్ని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు. అనుకోని ప్రమాదం సంభవించినప్పుడు కలిగే ఉపయోగాలు, లెసెన్సులేకపోతే కలిగే నష్టాలను వివరించారు. ప్రతి ఒక్కరు పిఎంజెజెబివై, పిఎంఎస్‌బివై పాలసీలు తప్పకుండ రెన్యువల్ చేయించుకోవాలన్నారు. హోంగార్డులు పోలీసు వారితో సమానంగా ట్రాఫిక్ రెగ్యులేషన్, శాంతిభద్రతల పరిరక్షణలో నేరాలను అరికట్టడంలో వెన్నుదన్నుగా ఉంటున్నారన్నారు. హోంగార్డులు సేవలను చిత్తశుద్ధితో నిర్వహించి నంద్యాల జిల్లా పోలీసుశాఖకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. విధినిర్వహణలో ఉత్తమప్రతిభ కనబరిచిన హోంగార్డులకు కమాడెంట్ ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమాడెంట్‌తో పాటు హోంగార్డు డిఎస్‌పి ఎన్.ప్రసాద్, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు మంజునాథ్, సురేష్‌బాబు, ఆర్‌ఎస్ఐ ఉమామహేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పంటసాగు హక్కు పత్రాలపై కౌలురైతులకు అవగాహన

**చాగలమర్రి, మే 14, ప్రభాతవార్త**



చాగలమర్రి మండలంలోని గొడిగనూరు, డి.వనిపెంట గ్రామాల్లో పంటసాగు హక్కు పత్రాల గురించి కౌలురైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ మాట్లాడుతూ కౌలుకార్డుల యొక్క ప్రాముఖ్యత, వాటి ఉపయోగాలు, కౌలుకార్డులు పొందడం వల్ల వచ్చ పథకాల గురించి వివరించారు. కౌలుకార్డుల వలన బ్యాంకు రుణంకూడ పొందవచ్చునని దీనివలన భూయజమానిఇకి ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. పంటసాగు హక్కు పత్రాల కొరకు స్థానిక విఆర్‌ఓను సంప్రదించి ఆధార్, పొలం పాసుపుస్తకం,భూయజమాని ఆధార్, కౌలు అగ్రిమెంటు ఇచ్చి పొందవచ్చనని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యసాయసహాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులు కౌలు కార్డులకు ధరఖాస్తు చేసుకోండి



**ఆత్మకూరు, మే14, ప్రభాతవార్త:** గ్రామాలలోని పొలం కౌలుకు వేసుకుంటున్న రైతులు గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి కౌలు కార్డులు కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవ సాయ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. బుదవారం మండలం లోని కరివేన, నల్లకాల్వ గ్రామాలలో కౌలు రైతుల అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూయజమానులకు, కౌలు రైతులకు కౌలు కార్డుల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కౌలు కార్డులు పొందడం వలన సబ్సిడిపై విత్తనాలు, అన్నదాత సుఖీభవ, పంట నమోదు, పంట భీమా, పంట నష్టపరిహారం, పంట రుణాలు తదితర పథకాలకు అర్హులు అవుతారని తెలిపారు. కౌలు రైతులందరు కౌలు పత్రాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ రెవెన్యూ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు లతమ్మ, రాజశేఖర్, రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## శుద్ధజలంలో నాణ్యత లోపిస్తే చర్యలు



**కొత్తపల్లె, మే 14, ప్రభాతవార్త:** శుద్ధజలం తయారిలో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామని ఎంపీడిఓ మేరి ప్లాంట్ నిర్వాహకులకు సూచించారు. ఆమె బుధవారం మండలంలోని జీ వీరాపురం, కొత్తపల్లెఓని ఆర్వోప్లాంట్‌లను ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ జుబేర్‌తో కలిసి పరిశీలించారు. వాటర్ ప్లాంట్‌ల వద్ద పరిసరాలు, ట్యాంకుల నిర్వహణ, క్లోరినేషన్ సరైన పద్ధతిలో చేస్తునా న్నరా లేదా అని అరాతీశారు. అదేవిధంగా ట్యాంకులను శుభ్రంగా ఉన్నాయా లేదా అని తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మినరల్ వాటర్‌ప్లాంట్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు తప్పకుండా పాటించి ప్రజలకు సురక్షితమైన పరిశుభ్రమైన నీటిని అందించాలన్నారు. ఏవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమె వెంట ఇంచార్జీ ఈఓఆర్డీ పార్థసారధి, పంచాయితీ కార్యదర్శి చాందిని ఉన్నారు.

## ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించండి

-ఎంపిపి దేశాయి లక్ష్మీదేవమ్మ

--వీరజవాన్ మురళినాయక్‌కు నివాళులు అర్పించిన ఎంపిపి,కార్యవర్గసభ్యులు,అధికారులు..



**వెల్దుర్తి,మే14,ప్రభాతవార్త :** మండలంలోని ప్రజల సమస్యలను తెలుసుకొని త్వరగా పరిష్కరించాలని ఎంపిపి దేశాయి లక్ష్మీదేమ్మ మండల అధికారులకు సూచించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశ భవనంలో బుధవారం ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు .ముందుగా పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో దేశప్రజల కోసం ప్రాణాలర్పించిన వీరజవాన్ మురళినాయక్ చిత్రపటానికి ఎంపిపి,కార్యవర్గసభ్యులు,జడ్పీటిసి,అధికారులు పూలమాల వేసి పూల చల్లి నివాళులు అర్పించి 2 నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం మండలంలోని వివిధ శాఖల అధికారులు ఎంపిపిని పరిచయం చేసుకున్నారు.వారి వారి శాఖలతో ప్రజలకు ఏ రకమైన సేవలు అందుతాయో వివరించారు.ఈ సందర్బంగా జడ్పీటిసి దాదిపోగు సుంకన్న మాట్లాడుతూ మండలంలోని పలుగ్రామాల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉందని,విద్యుత్‌కోతలు రాత్రి సమయాల్లో అనధికారికంగా విధిస్తున్నారని అన్నారు.ఇందుకు సంబంధిత అధికారులు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు.రైతుభరోసా నిబంధనల ప్రకారం నమోదు అవుతుందని అర్హులైన రైతులందరికి వస్తుందని మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాష తెలిపారు.ఈ సమావేశానికి కొన్నిశాఖల అధికారులు గైర్హాజరు అయ్యారు.3 నెలలకు ఒకసారి జరిగే ఈ సమావేశానికి అధికారులు కొందరు రాకపోవడం విచారకరం.ఈ కార్యక్రమంలో ఎంపిపి దేశాయి లక్ష్మీదేమ్మ,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,వైఎస్‌ఎంపిపిలు బత్తిన రాజేశ్వరి,రంగయ్య,ఎంపిడిఓ సుహాసినమ్మ,తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ,ఇఓఆర్డీ రవికిశోర్,ఏఓ అక్బర్‌బాష,పిఆర్ ఏఇ మల్లికార్జున,ఏపిఓ లక్ష్మన్న,ఆర్‌డబ్ల్యూయస్ ఏఇ మునెప్ప,ఎంపిటిసిలు, సర్పంచ్‌లు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ పాదయాత్ర

: ఆర్డబ్ల్యూఎస్ ఈఈ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా




**ఆదోని మే 14 ప్రభాతవార్త** మండలంలోని గ్రామాల్లో త్రాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు పాదయాత్ర అనంతరం బుధవారం ఉదయం 11 గంటలకు ఎమ్మిగనూరు సర్కిల్ నుండి ర్యాలీగా వెళ్లి ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు ఈ ధర్నాకు పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బి.వీరారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే వెంకటేశులు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే లింగన్న మాట్లాడుతూ మండలంలోని చాలా గ్రామాలకు 8 10 15 రోజులు అయినా తాగునీరు సరఫరా కావడం లేదని, దీనివల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులు మాత్రం మాటలకే పరిమితమైనారు తప్ప త్రాగునీటి సమస్యను పరిష్కరించాలన్న ఆలోచన ఉండడం లేదని విమర్శించారు. దశలవారీగా త్రాగునీటి సమస్యపై అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోవడంతోనే సిపిఎం పార్టీగా పాదయాత్ర నిర్వహించి ఈ ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ధర్నా కేవలం ఆరంభం మాత్రమే నని సమస్య పరిష్కారం కాకపోతే పోరాటం మరింత తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. తాగునీటి సమస్య పరిష్కారం కావాలంటే కాలం చెల్లిన పైపులైన్ ల స్థానంలో కొత్త పైప్ లైన్లు వేయాలని అప్పుడే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ పద్మజ కి అందజేశారు. ఈ ఈ మాట్లాడుతూ మన మండలంలో త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం వాటర్ గ్రిడ్డు మంజూర అయిందని నిన్ననే జీవో కూడా వచ్చినట్లు ఆమె తెలిపారు. దీని ద్వారా మండలంలో అన్ని గ్రామాలకు త్రాగునీరు పుష్కలంగా అందుతాయని తెలిపారు. ఇంకా ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కార్యదర్శి వర్గ సభ్యులు జే. రామాంజనేయులు, అయ్యప్ప మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఉచ్చి, మండల నాయకులు పాండురంగ, మునిస్వామి, హనుమంత రెడ్డి, అయ్యన్న, తిక్కప్ప, శాఖ కార్యదర్శులు అనీఫ్ బాషా, దస్తగిరి భాషా, రామాంజనేయులు, మరియు పార్టీ సభ్యులు ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్లవాగుపల్లెలో హోరాహోరీగా బండలాగుడు పోటీలు



**రుద్రవరం, మే 14, ప్రభాతవార్త :** మండలంలోని నల్లవాగుపల్లె గ్రామంలో బుధవారం వృషభరాజములకు హోరాహోరీగా బండలాగుడు పోటీలు నిర్వహించారు. మారెమ్మ జాతరలో భాగంగా నిర్వహించిన బండలాగుడు పోటీలో పాల్గొనేందుకు వివిధ గ్రామాల నుంచి చేరుకున్న వృషభములకు పోటీలు నిర్వహించారు. విజేతలకు నగదు బహుమతులను ప్రదానం చేశారు. గాడిదలకు బరువు పందెంలను నిర్వహించి గెలుపొందిన గాడిదల యజమానులకు బహుమతులు అందజేవారు. పోటీలను తిలకించడానికి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు భారీగా హాజరయ్యారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన




**తుగ్గలి,మే 14,ప్రభాతవార్త:** మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో టిడిపి నాయకులు నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పంధన లభించింధి. బుధవార గ్రామ పంచాయితీ కార్యాలయంలోసుశీల నేత్ర వైద్యశాల కర్నూలు వారి ఆప్తమాలజిస్ట్ వైద్యులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఓబులేషు, మాజీ ఎం.పి.పి.గురుస్వామి ప్రారంభించార. ఈ సంధర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు రాంపల్లి తిరమల నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదలకు వైద్యం అంధించాలనన్న లక్ష్యంతో పని చేస్తున్నారని అందుకు అనుగణంగా పత్తికొండ శాసనసభ్యులు కెఈ శ్యాంకుమార్ సహకారంతో ప్రజలకు ఉచిత వైద్య కంటి శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధిక సంఖ్యలో రోగులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నారాయణస్వామి, మాజీ వైస్ ఎం.పి.పి.చంద్రశేఖర్, టిడిపి నాయకులు బాలన్న, లక్ష్మణ్‌స్వామి, మల్లికార్జున,కృష్ణ, మీసాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా రెండవ విడత సమగ్ర భూ రీసర్వే

**రుద్రవరం, మే 14, ప్రభాతవార్త**



పారదర్శకంగా రెండో విడత సమగ్ర భూసర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని విఆర్ ఓ నీలకంఠేశ్వరరావు, వెంకటనారాయణ, గురు స్వాములు తెలిపారు. బుధవారం మండలంలోని కొండమాయపల్లె గ్రామంలో రెండవ విడత భూసర్వే కార్యక్రమంలో భాగంగా పొలాల్లో తిరిగి భూమి హద్దులను గుర్తించే కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. రైతులు సమగ్ర భూ రీసర్వే కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఈ సర్వేలో రైతులకు ఎలాంటి ఇబ్బదులు లేకుండ పారదర్శకంగా రీసర్వేను చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్వేయర్లు, విఆర్‌ఏలు, గ్రామరైతులు పాల్గొన్నారు.

## పండ్ల తోటలతోనే ఆర్థికాభివృద్ది



**తుగ్గలి,మే 14,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతంలోని రైతాంగం పడ్ల తోటలను సాగు చేసుకుంటే ఆర్థికాభివృద్ధి చెంద వచ్చునని మండల అభివృద్ధి అధికారి విశ్వమోహాన్ తెలిపారు. బుధవారం ఏపివో హేమసుందర్ అధ్యక్షతన టెక్నికల్ అసిస్టెంట్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉపాధి హామీ పనులపై సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఎంపిడివో మాట్లాడుతు వ్యవసాయ బోరుబావులు ఉన్న రైతాంగం పండ్ల తోటలు పెంపకం చేపడితే అందుకు అయ్యే ఖర్చు ప్రభుత ం భరిస్తుందని ఆయన తెలిపార.అలాగే పనులకు వచ్చిన ఉపాధి పనులకు వచ్చిన వారికి మాత్రమే మస్టర్లు వేయాలని తెలిపారు.ఫారం పండ్ పనులను మే నెలాఖరులోగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంంలో ఈసి రాజశేఖర్, టి.ఏ.రామకృష్ణ, పరిదప్ప, జయచంద్ర, చద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవుడి పారువేట

- పారువేటలో భారీగా పాల్గొన్న భక్తులు




**గడివేముల, మే14, ప్రభాతవార్త;** మండల కేంద్రమైన గడివేములలోని శ్రీదేవిభూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు వైశాఖ మాసం బహుళ విదియ అనురాధ నక్షత్రం బుధవారంనాడు పారువేట బ్రహ్మోత్సవం ఘనంగా జరిగింది. సాయంత్రం శ్రీదేవిభూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఉత్సవమూర్తులను పల్లకిలో ఉంచి ఆలయ అర్చకులు శ్రీకాంత్, కేశవయ్య, హేమకేశయ్యలు ప్రత్యేక పూజలు నిర్వహించి మేళతాళాలు నడుమ భక్తిశ్రద్ధలతో పల్లకిని ఊరేగిస్తూ పారువేట గ్రామోత్సవంకు బయలుదేరారు. పారువేట ఉత్సవం కార్యక్రమంలో భాగంగా యువకులు గొర్రెను పట్టుకునే కార్యక్రమంలో పాల్గొని గొర్రెను సొంతం చేసుకున్నారు. అనంతరం గ్రామ పురవీధులగుండా స్వామివారి పల్లకిని ఊరేగిస్తూ పారువేట గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, మహిళలు, యువతీ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎంఈఓ కార్యాలయానికి చేరిన నోటు పుస్తకాలు



**కౌతాళం, మే14, ప్రభాతవార్త;** కౌతాళం మండలానికి నోటు పుస్తకాలు వచ్చాయని ఎంఈఓ శోభారాణి తెలిపారు. బుధవారం వాటిని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలానికి 74,886 నోట్ బుక్స్ రావడం జరిగిందని, ఇందులో వైట్ బుక్స్ 30,095, సింగిల్ రోల్డ్, 33,323, బ్రాడ్‌రోల్డ్ 7,348, అలాగే గ్రాఫ్స 4,120 రావడం జరిగిందన్నారు. మండలానినికి 10,321 బెల్టులు కూడా వచ్చాయన్నారు. ఇంతకముందే టెస్ట్‌బుక్స్, ప్రస్తుతం నోట్‌బుక్స్, బెల్టులు వచ్చాయన్నారు. యూనిఫాం, బ్యాగులు, షూష్ కూడా వస్తాయన్నారు. ఇవన్ని వచ్చిన తర్వాత పాఠశాలవారీగా వీటిని పంపిణీ చేస్తామని చెప్పారు.

## అమలాపురం గూడెంలో వైద్య శిభిరం

**ఆత్మకూరు,మే14,ప్రభాతవార్త:**

ఎండలు విపరీతంగా ఉన్నందు వలన బయట ఎక్కువగా తిరగవద్దని తగిన జాగ్రత్తలు పాటించాలని బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పవన్‌కుమార్ అన్నారు. బుదవారం అమలాపురం గూడెం నందు ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం 4గంటల వరకు బయట తిరగవద్దని, ఒక వేళ తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే టవలు, తెల్లని టోఫి ధరించి బయటకు వెళ్లాలని సూచించారు. గూడెం వాసులకు ఉచితంగా ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను పంపిణి చేశారు. వీలైనంత వరకు నీడలో ఉండాలని ప్రతి గంటకు నీరు అధికంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ కుదూస్ బాష, ఆరోగ్య కార్యకర్తలు లత, ఆశా కార్యకర్తలు, గూడెం వాసులు పాల్గోన్నారు.



# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వెలుగులు పంచిన శ్రీశైలప్రాజెక్టు భద్రతను కాపాడండి

**- ఉభయ తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తిచేసిన బొజ్జాదశరథరామిరెడ్డి**



**నంద్యాల, మే 14, ప్రభాతవార్త ప్రతినిధి**
శ్రీశైలం ప్రాజెక్టు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఎంతో దోహదపడిందని, అత్యంత కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టు ప్రమాదం అంచున ఉండటానికి ఉభయతెలుగురాష్ట్రాల పాలకుల నిర్లక్ష్యవైఖరే కారణమని రాయలసీమసాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జాదశరథరామిరెడ్డి ఆరోపించారు. సిద్దేశ్వరం అలుగు ప్రజాశంకుస్థాపన 9వవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 31న సంగమేశ్వరంలో రాయలసీమ సాగునీటి సాధనసమితి ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా బహిరంగసభ విజయవంతానికై నంద్యాల జిల్లా మహానంది మండల పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం ప్రచార కార్య క్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ 2009 సంవత్సరంలో వచ్చిన భారీ వరదలకు శ్రీశైలం రిజర్వాయరు ఫంజ్‌పూల్ దెబ్బతిందని. .. రిజర్వాయరు భద్రత కోసం తక్షణమే మరమ్మత్తులు చేపట్టి రిజర్వాయరును కాపాడమని రాయలసీమ సాగునీటి సాధన సమితి గత 12 సంవత్సరాలుగా ప్రభుత్వానికి పలుమారు విజ్ఞప్తి చేసినప్పటికి పాలకులు ఏమాత్రం పట్టించుకోకుండ నిర్లక్ష్య ధోరణిని అవలంభించారని విమర్శించారు. 2014 సంవత్సరంలో తెలుగురాష్ట్రాలు విడిపోయినప్పటి నుంచి అటు తెలంగాణ పాలకులు మిషన్ భగీరథ, కాళేశ్వరంల మీద దృష్టిపెట్టి ఇటు ఆంధ్రప్రదేశ్‌కు వెలుగులు పంచిన శ్రీశైలం ప్రాజెక్టు భద్రతను పట్టించుకోకుండ గాలికి వదిలేశారని తీవ్రంగా విమర్శించారు. ప్రాజెక్టు భద్రత, నిర్వహణ, మరమ్మత్తులపై ఎప్పటికప్పుడు నీటిరంగ నిపుణులు నివేదికలు ఇస్తున్నప్పటికీ అందుకు కార్యాచరణ చేపట్టి నిధులు ఎందుకు మంజూరు చేయలేదని ప్రశ్నించారు. పోలవరం ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అని గత ప్రభుత్వాలు, ఇప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పోలవరం మీదనే దృష్టి కేంద్రీకరించారన్నారు. పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతిందని ఆఘమేఘాల మీద విదేశీనిపుణులతో పర్యవేక్షించి అందుకు తగ్గట్టుగా వేలాదికోట్ల రూపాయల నిధులను పోలవరం ప్రాజెక్టు కోసం కేటాయించారన్నారు. ఇదే శ్రద్ధ, చిత్తశుద్ధి శ్రీశైలం ప్రాజెక్టుపై ఎందుకు లేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. శ్రీశైలం ప్రాజెక్టు భద్రతకోసం, పూడికనివారణ కోసం ప్రాజెక్టు ఎగువన సిద్దేశ్వరం అలుగునిర్మించాలని గత తొమ్మిదేళ్ల నుంచి సమితి ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేస్తున్నా పాలకుల్లో చీమ కుట్టినట్లుగానైనా స్పందన కనబరచడం లేదని విమర్శించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్‌రెడ్డిలు తక్షణమే శ్రీశైలం రిజర్వాయరు భ ద్రత కోసం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి ప్రాజెక్టును కాపాడాలని బొజ్జా డిమాండుచేశారు. సిద్దేశ్వరం అలుగు కేవలం రాయలసీమకే కాదని ఈ అలుగునిర్మాణం వలన శ్రీశైలం రిజర్వాయరులో పూడిక నివారించడం వలన ఉభయ తెలుగు రాష్ట్రాలకు ఎంతో ప్రయోజన కారణమన్నారు. ఇటీవల విజయవాడను ముంచిన బుడమేర వరదలాంటివి కూడ నివారించవచ్చునన్నారు. కేవలం వెయ్యికోట్ల రూపాయలతో సిద్దేశ్వరం అలుగునిర్మాణం చేయడం వలన 60టిఎంసిల నీరు నిల్వ చేయవచ్చునన్నారు. దీని వలన రాయలసీమ ప్రాంతానికి తాగు, లక్షలాది ఎకరాలకు సాగునీరు ఇవ్వవచ్చునన్నారు. దీనికోసం రాయలసీమ సాగునీటి సాధన సమితి అనేక ఉద్యమాలను నిర్వహించిన నేపథ్యంలో తెలుగుదేశం, వైకాపాలు సిద్దేశ్వరం అలుగునిర్మాణం చేపడతామని ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టారే గాని అధికారంలోనికి వచ్చాక అలుగునిర్మాణం పట్ల ఎలాంటి కార్యాచరణ చేపట్టకుండ ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతనంగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాక శ్రీశైలం సందర్శనకు వచ్చిన చంద్రబాబునాయుడుకు ప్రజలు సిద్దేశ్వరం అలుగునిర్మాణాన్ని చేపట్టాలని కోరినప్పుడు అలుగునిర్మాణంపై కమిటీ వేసి చర్యలు చేపడతామని చెప్పారని, అయితే నెలలు గడుస్తున్నా ఊసేలేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో ప్రజలే ఉద్యమంలోనికి వచ్చి సిద్దేశ్వరం అలుగునిర్మాణంతో పాటు మన సాగునీటి హక్కులను కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 31న సంగమేశ్వరంలో నిర్వహించే ప్రజాబహిరంగసభను విజయవంతం చేయడానికి ప్రజలందరు సంఘటితంగా కదలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహానంది మండలపరిధిలోని బొల్లవరం, తమ్మడపల్లి, బుక్కాపురం, తిమ్మాపురం, అబ్బీపురం, పుట్టుపల్లి, అల్లినగరం, శ్రీనగరం, మహానంది,తదితర గ్రామాల్లో ప్రజా బహిరంగసభకు సంబంధించి కరపత్రాలను, స్టిక్కర్లను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల

## మహిళలుతలుచుకుంటే ఏదైన సాదిస్తారు

**కోవెలకుంట్ల, మే14, ప్రభాతవార్త**




మహిళలు తలుచుకుంటే ఏదైనా సాదిస్తారని ఈఓ ప్రకాశ్‌నాయుడు అన్నారు. బుధవారము స్థానిక వెలుగు కార్యాలయంలో పొదుపు మహిళలతో పొడి తడి చెత్తపైఅవగాహణ నిర్వహించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతు నిత్యము మన ఇళ్లవద్దకు స్వచ్ఛబారత్ రాయబారులు వచ్చిన ఇంట్లో మన వీదుల్లో ఉన్న చెత్తను తీసుకుని వెళ్లి చెత్త కేంద్రములో వేసి దానిని వర్మికంపోస్టుగాతయారు చేసున్నాము దానిని మన పొలాలకు ఎరువుగా ఉపయోగించుకోవచ్చని చెప్పారు. కావున ప్రతి మహిళ తమ పొలాలకువాడే రసాయ ఎరువులు మాని వర్మికంపోస్టును వాడించాలని కోరారు.

## గ్రంథాలయ సభ్యులుగా చేరి విజ్ఞానాన్ని పెంపొందించుకోండి

**- గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ**

**పగిడ్యాల,మే 14, ప్రభాతవార్త**
గ్రంథాలయ సభ్యులుగా చేరి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో బుధవారం వేసవి పునశ్చరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ మాట్లాడుతూ గ్రంథాలయం సభ్యత్వం రూ.50లు చెల్లించి గ్రంథాలయ సభ్యులుగా చేరితే పుస్తకాలు ఇంటికి తీసుకొని పోయి చదువుకొని విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవచ్చాన్నారు. ఎవరైనా దాతలు విద్యార్థులకు సభ్యత్వం ఇప్పించాలనీ కోరారు. విద్యార్థులకు బిన్నలు రకాలు గురించి బి.సాయికిశోర్‌బాబు వివరించారు. పంచతంత్ర కథలు చదవించి అందులోని బావాన్ని వివరించారు. విద్యార్థులకు గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ స్వీట్సు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల, శారదస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధి ఆడ ఏడీస్ దోమ కాటుతో వైరస్ వ్యాప్తి




**కర్నూలు హాస్పిటల్. మే 14, ప్రభాతవార్త:** డెంగ్యూ వ్యాధి ఆడ ఏడిస్ దోమకాటుతో వైరస్ వ్యాప్తి చెందుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారులు తెలిపారు. ఈనెల 16న జరిగే జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రొగ్రామ్ అధికారులతో కలిసి డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పించే పోస్టర్‌లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హఠాత్తుగా వచ్చే తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కీళ్ళ నొప్పులు ఆకలి మందగించడం, వాంతులు, చర్మంపై దుద్దులు, వంటివి డెంగ్యూ వ్యాధి లక్షణాలను తెలియజేశారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడడం ద్వారా రక్షణ పొందవచ్చన్నారు. అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకొని వ్యాధి రాకుండా రక్షణ పొందవచ్చన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి నూకరాజు, వ్యాధి నిరోధక టీకాల అధికారి నాగప్రసాద్, రాష్ట్రీయ బాల స్వస్థ కార్య క్రమం అధికారి డాక్టర్ శైలేష్‌కుమార్ డిపిఎంఒ డాక్టర్ ఉమా తదితరులు పాల్గొన్నారు

## ఉమెన్స్‌ఫుట్‌బాల్‌కు భువనేశ్వరి, అనితల ఎంపిక

**కర్నూలు హాస్పిటల్, మే 14, ప్రభాతవార్త:**



కర్నూలు స్థానిక బి క్యాంపులోని గవర్నమెంట్ మెన్ డిగ్రీ కళాశాలలో లక్ష్య క్రీడాకారుల సెంటర్‌లో ప్రతినిత్యం ఫుట్‌బాల్ తర్ఫీదు పొందుతున్న క్లస్టర్ యూనివర్శిటి విద్యార్థులు బి భువనేశ్వరి, జె అనిత ఈనెల 15వ తేది నుండి 22 వరకు నిజామాబాద్‌లో జరగబోయే తెలంగాణ ఉమెన్స్ ఫుట్‌బాల్ లీగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈఎంపిక పట్ల క్లస్టర్‌యూనివర్శిటి రిజిస్ట్రర్ డా.కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యూనివర్శిటికిచెందిన విద్యార్థులు ఎంపిక కావడం పట్ల హార్షం వ్యక్తం చేశారు. ఈక్రీడాకారులు చక్కటి ప్రతిభను కనబరచాలని అకాంక్షించారు. అదేవిధంగా గవర్నమెంట్ మెన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.డిఆర్ ఇందిరాశాంతి మాట్లాడుతూ ఫుట్‌బాల్ శిక్షణ పొందుతున్న వారు టోర్నమెంట్‌కు ఎంపిక కావడం గొప్పవిషయమని ఆమె కొనియాడారు. ఈకార్యక్రమంలో డిగ్రీ కళాశాల పిడి వై శ్రీనివాసరెడ్డి, లక్ష్య ఫుట్‌బాల్ కోచ్ కె బ్రహ్మకుమార్‌లు పాల్గొన్నారు.

## రైతుల ఇళ్ల దగ్గరకే.. డెలివరి చేస్తున్న పత్తి విత్తనాలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఎక్కడైనా నకిలీ విత్తనాల విక్రయాలు సాగిస్తున్న వాటిపై సమాచారం ఇవ్వండి .. వాటిపై ప్రభుత్వ చర్యలు తీసుకుంటామనా వ్యవసాయ అధికారి రవిప్రకాష్ తెలిపారు. త్వరలో ప్రారంభమయ్యే ఖరీఫ్ సీజన్ సందర్భంగా విత్తన సాగు చేసుకునే రైతులకు నాణ్యతతో కూడిన విత్తనాలనే విక్రయించాలని తాను ఇది వరకు ఇక్కడున్న విత్తనాల డీలర్లకు హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఎవరైన దుకాణాలల్లో లూజ్ సీడ్స్ కానీ ప్రభుత్వ గుర్తింపు లేని విత్తనాలను విక్రయిస్తే అలాంటి వారి దుకాణాల లైసెన్స్‌ను రద్దు చేస్తామని హెచ్చరించారు. అంతేగాక రైతులు ఏది కోరితే ఆ విత్తనాలనే విక్రయించాలని గానీ వాటికి అదనంగా మరో విత్తన కంపెనీలను విక్రయిస్తే కూడా చర్యలు ఉంటాయని, డీలర్లు రైతులకు విక్రయించే విత్తనాలు తప్పని సరిగా ఎమ్మార్పీ ధరలకు విక్రయించాలన్నారు. ఈ మేరకు తాము మండలంలో ఆయా గ్రామాలల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాలల్లో నకిలి విత్తనాలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశామని సమాధానం ఇచ్చారు.

## నగరమంతా ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**కర్నూలు మున్సిపల్, మే 14, ప్రభాతవార్త:** నగరవ్యాప్తంగా పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేశామని నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు బుధవారం తెలిపారు. నగరంలోని 52 వార్డుల్లో ప్రత్యేక సిబ్బందితో జేసిబిలతో పూడీకతీత పనులుచేపట్టామని అలాగే హంద్రీనదిలో పేర్కొన్న ముళ్లపొదల తొలగింపు సైతం చురుగ్గా సాగుతున్నాయన్నారు. వెలువడిన వ్యర్థాలతో రాజ్ విహార్, యల్లమ్మ ఆలయం నుండి బుధవారపేట వరకు హంద్రీతీరాన బండ్ రహదారి నిర్మాణానికి వినియోగిస్తున్నామని కమిషనర్ తెలిపారు. శుద్ధవాగులో వ్యర్థాల తొలగింపు పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయని తీసిన వ్యర్థాల శుద్ధవాగు నుండి తరలిస్తున్నామన్నారు. నగర ప్రజల సహితం నగరపాలకులకు సహరించి తమ ఇళ్లలో వెలువడే వ్యర్థాలను పారిశుద్ధ సిబ్బందికే అప్పగించాలని కమిషనర్ కోరారు. వ్యర్థాలను మురుగు కాల్వలో అలాగే వాటిపై శాశ్వత నిర్మాణం సైతం చేపట్టరాదన్నారు. ఏమైనా పారిశుద్ధ్యసమస్యలుంటే నగరపాలక హెల్ప్‌లైన్ నం.7422992299 లేదా పురమిత్ర యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చున్నారు.

## విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విస్తున్న ప్రభుత్వం

**నందికొట్కూరు,మే 14,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విధద్యుత్ చార్జీల విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నదని ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు సాయికుమార్ యాదవ్ విమర్శించారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాటోల్డఉతు ప్రతి నెల వివిధ చార్జీల పేరుతో వాడిన విధ్యుత్ కన్న ప్రభుత్వం అధనంగా వేసే చార్జీలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, విధ్యుత్ చార్జీల పెంచె ప్రసక్తే లేదని అధికారం చేపట్టిన వెంటనే కూటమి ప్రభుత్వం భాధడం మొదలు పెట్టిందని దీంతో సామాన్య మానవుల భాధలు వర్ణణాతీతమని, ప్రజలు వ్యతిరేకించక ఉందే విధ్యుత్ చార్జీలను తగ్గించి ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



## హెచ్ఎన్ఎస్ఎస్ సర్కిల్-I ఎస్.ఈ.ని సన్మానించిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

**నందికొట్కూరు,మే 14,ప్రభాతవార్త:**




కర్నూలు జిల్లా హంద్రీనీవా సుజల స్రవంతి సర్కిల్-1 ఎస్ఈగా భాధ్యతలు చేపట్టిన పి.పాండురంగయ్యను బుధవారం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నంద్యాల,కర్నూలు జిల్లాల అధ్యక్షులు కె.నాగేంద్రప్ప,బంగి శ్రీధర్,నందికొట్కూరు నియోజకవర్గ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుమరియు ఏపి వీఆర్వోల అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిని నరసరాజు మర్యాద పూర్వకంగా కలిసి ఎస్ఈని ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు సర్కిల్-1పరిధిలో ప్రభుత్వ ఉద్యోగులకు సంభంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, అలాగే హెచ్ఎన్ఎస్ఎస్ డివిజన్-1 కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధుల నిర్వహిస్తున్న యు.కృష్ణమూర్తి యొక్క సీనియారిటి సమస్యపై ఎస్ఈకి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇబ్బందులు లేకుడా వారి సమస్యలను నా పరిధిలో పరిష్కారానికి కృషి చేస్తానని ఎస్ఈ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాలుకా కోశాధికారి పి.రాముడు,ఎన్.టి.పి.ఏ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో 132 లీటర్ల నాటుసారా పట్టివేత

**- 600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం**
**- ఇల్లు అద్దెకు ఇచ్చిన యజమానిపై కేసు నమోదు**



**నందికొట్కూరు,మే 14,ప్రభాతవార్త:** పట్టణ సమీపంలోని కొణిదేల రోడ్డులో ఉన్న జగనన్న కాలనీలోని ఓ ఇంటిలో 132 లీటర్ల నాటుసారాను సీజ్ చేసి 600 లీటర్ల సారా తయారికి సిద్ధంగా ఉన్న 600లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ ఎస్.రామాంజనేయులు తెలిపారు. బుధవారం కర్నూలు జిల్లా డిప్యూటి కమీషనర్ శ్రీదేవి, నంద్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ ఆదేశాల మేరకు జరిపిన దాడులలో జగనన్న కాలనీలోని మంగలి శ్రీనువాసులు ఇంటిని నీలిషికారి కాలనీకి చెదిన షికారి రవి, షికారి నానాసింగ్, షికారి భారతి అనే ముగ్గురు వ్యక్తులు అద్దెకు తీసుకొని నాటు సారాయి తయారు చేస్తుండగా రాబడిన సమాచారం మేరకు దాడులు చేసి సారాను పట్టుకోవడం జరిగిందని సి.ఐ.తెలిపారు. అనంతర ఇంటి యజమాని మంగలి శ్రీనువాసులును,షికారి రవిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. షికారీ నానాసింగ్ పరారిలో ఉన్నాడని, షికారి భారతిపై కూడా కేసు నమోదు అయిందని త్వరలో ఇద్దరిని అరెస్టు చేస్తామని సి.ఐ.తెలిపారు. నియోజకవర్గంలో నాటుసారా తయారు చేసే వ్యక్తులకు ఇల్లు అద్దెకు ఇచ్చిన, పొలాల గట్ల వెంబడి నాటుసారా బట్టీలు ఏర్పాటు చేసుకొనుటకు వసతి సౌకర్యం కల్పించిన వారి మీద కూడా కేసులు పెట్టడం జరుగుతుందని సి.ఐ.హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.తో పాటు ఎస్సై జఫ్రుల్లా, హెడ్‌కానిస్టేబుళ్ళు శంకర్‌నాయక్, పద్మనాభం, కుమారి, సిబ్బంది మధుసూధన్ ప్రసాద్, శివన్న, విఆర్వో మాధవస్వామి, విఏఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరి రేషన్ కార్డులు ఇవ్వాలి



**నందికొట్కూరు,మే 14,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు మంజూరు కొరకు అర్జిదారులకు వివాహ ధృవీకరణ పత్రాన్ని మినహాయించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలని సిపిఐ జిల్లా నాయకులు వి.రఘురాంమూర్తి, పట్టణ కార్యదర్శి ఎం.శ్రీనువాసులు డిమాండ్ చేశారు. బుధవార రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటి తహాసిద్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాటాల్డఉతు రాష్ట్ర ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు మంజూరు హార్షణీయమన్నారు. గత ఐదేళ్ళుగా రేషన్‌కార్డులు ఇవ్వవక పోవడంతో పేదలు చాల మంది ఎదురు చూస్తున్నారని, కావున ప్రభుత్వం ఇబ్బంది కరమైన నిభంధనలు సడలించి ప్రతి పేదవానికి రేషన్ కార్డు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోచయ్య, గీత, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు.

**: రూరల్ ఎస్ ఐ కే.శ్రీనివాసులు**



**ఎమ్మిగనూరు రూరల్ మే 14 ప్రభాతవార్త :** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పదని రూరల్ ఎస్ ఐ.కె.శ్రీనివాసులు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కలుగొట్ల పెట్రోల్ బంక్ సమీపంలో రూరల్ ఎస్ ఐ.కె.శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏ ఎస్ ఐ. ప్రాణేశ్వరరావు,కానిస్టేబుల్ రమేష్, గూడుభాష, సర్వేశ్వర్ రెడ్డి పాల్గొని వాహనాలు తనిఖీలు చేపట్టారు.ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, వాహనానికి సంబంధించిన పేపర్లు తప్పనిసరిగా ఉండాలని, అలాగే మద్యం సేవించి వాహనం నడపరాదనీ వాహనదారులకు సూచించారు. అలా కాదని నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని అలాగే జరిమానా విధిస్థామని హెచ్చరించారు. వాహనాలు తనిఖీల్లో భాగంగా 15 కేసులు నమోదు చేసి, 3,000 జరిమానా విధించినట్లు ఎస్ ఐ. తెలిపారు.

## అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

**- కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తాం - ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్**



**ఆదోనిలీగల్, మే14, ప్రభాతవార్త;** అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని, అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని ఆదోని ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ హెచ్చరించారు. మండలంలోని బసలదొడ్డి గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తి పెద్దతుంబళం గ్రామానికి కర్ణాటక మద్యం సరఫరా చేస్తూ పట్టుబడినట్లు చెప్పారు. సదరు వ్యక్తి వద్ద నుంచి 8 కర్ణాటక మద్యం బాక్సులు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలించినా, అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జిల్లా బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. కర్ణాటక మద్యం తరలించే వారి వివరాలను ప్రజలు తమకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన వారు కౌలు రైతులు గుర్తింపుకార్డులకు దరఖాస్తులు చేసుకోవాలి

**- ఏఓ హేమసుందర్‌రెడ్డి**



**గడివేముల, మే14, ప్రభాతవార్త;** కౌలు రైతులకు గుర్తింపుకార్డులు తప్పనిసరిగా ఉండాలని, అర్హులైన వారు కౌలు రైతులు గుర్తింపుకార్డులకు దరఖాస్తులు చేసుకోవాలని ఏఓ హేమసుందర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో కౌలు రైతుల గుర్తింపు కార్డులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపుకార్డులు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కోల్పోతున్నారని చెప్పారు. వీఆర్వోలు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు గ్రామాల్లో పర్యటించి కౌలు రైతులకు గుర్తింపుకార్డులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. గుర్తింపుకార్డులు ఉన్న కౌలు రైతులకు రైతు భరోసా, పంట నష్టపరిహారం, పంటలబీమా తదితర సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అర్హులైన కౌలు ఐతుకు గుర్తింపు కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల కౌలు రైతులు, వీఆర్వోలు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## 16న మెగా రక్తదాన శిబిరం

**- రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపు**

**దేవనకొండ, మే14, ప్రభాతవార్త;** ఈనెల 16వ తేదీన మండలకేంద్రమైన దేవనకొండలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్లు వీరేష్, జగదీష్, చిదంబరంగౌడ్, సాయి తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ప్రతి 21 రోజులకు రక్త మార్పిడి చేయించుకునే తలసేమియా పిల్లల కోసం మనం ఉన్నామంటూ చేస్తున్న మహా యజ్ఞం ఈ రక్తదాన శిబిరం అని చెప్పారు. ప్రతిఒక్కరూ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి తలసేమియా బాధితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. రక్తదానం చేయాల్సిన వారు 9885329634, 9885656121, 9848376996 నంబర్‌లను సంప్రదించాలన్నారు.

## లేబర్ కోడ్లను రద్దు చేసి కార్మికుల హక్కులను పరిరక్షించాలి

**- మే 20న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి**
**- ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐటీయూసీ నాయకులు**



**దేవనకొండ, మే14, ప్రభాతవార్త;** కార్మికులకు ఇబ్బందికరంగా మారిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి, కనీస వేతనం రూ.26 వేలు అందించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు ఎస్.ఎం.యూసుఫ్‌బాషా, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎం.నరసారావులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశమై మాట్లాడారు. ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలన్నారు. లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి కార్మికుల హక్కులను కాపాడాలన్నరు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. దేశంలో నరేంద్రమోదీ మూడోసారి అధికారంలోకి వచ్చినా కార్మికులకు చేసిందేమీ లేదన్నారు. కార్మికుల హక్కులను కాలరాసే ప్రభుత్వాలపై పోరాడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మాబాషా, రవికుమార్, రాజశేఖర్, వీరాంజనేయులు, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**Form No. IV**
**(See sub-rule (2A) of rule 5)**
**SUMMONS UNDER SUB-SECTION (4) OF SECTION 19 OF THE ACT, READ WITH SUB-RULE (2A) OF RULE 5 OF THE DEBTS RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES, 1993 BEFORE DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD-II**
1ST FLOOR, Triveni Complex, Hyderabad 500001
**Case No: O.A No. 73 OF 2025**
Andhra Pradesh Grameena Bank (Formerly Andhra Pragathi Grameena Bank)
**Vs.**
M/s. M/s. Sri Krishna Stone Monuments Industry and Others
To.
1. M/s. Sri Krishna Stone Monuments Industry
D. No. 5-64, Nadichagi Village, Kowthalam Mandal,
Kurnool District. Pin Code No. 518333
Rep by Prop VaddeBalaraju, S/o. V. Hanumanthu,

And also at
S.No. 84 b, Nadichagi Vi, Kowthalam Mandal.

2. Sri Vadde Balaraju S/o. V. Hanumathu, Age: Major Oce: Agriculturalist S. No. 4 B, Sri Krishna Stone Monuments Industry, Nadichagi Vi, Kowthalam Mandal.

Also at:
D. No. 5-64, Nadichagi Village, Kowthalam Mandal,
Kurnool District. Pin Code No. 518333

3. Sri Bukku Suresh, S/o. B. Amarappa, Age: Major, Occ: Agriculturalist
R/o. H. No. 2/118/2, Kathriki (vi), Kowthalam Mandal 518333.
...DEFENDANTS

Whereas, OA No.73/2025 was listed before Hon'ble Registrar on 30-04-2025. Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under Section 19(4) of the Act. (OA) tiled against you for recovery of debts of **Rs. 29,45,590/-(Rupees Twenty Nine Lakhs Forty Five Thousand Five Hundred and Ninety only)**

In accordance with sub-section (4) of Section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application:
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Hon'ble Debts Recovery Tribunal -II, Hyderabad on 15-07-2025 at 10.30A.M failing which the application shall be heard and decided in your absence.

Give under my hand and seal of the Tribunal on this the 3rd day of May, 2025

**By Order of the Tribunal Registrar**
**Debts Recovery Tribunal-II, Hyderabad**

# పట్టణ అబివృద్దే లక్ష్యం..!

### : దాతల సకారంతో శ్రీశోణాలింగేశ్వర ఆలయ నిర్మాణం

**కోవెలకుంట్ల, మే 14,ప్రభాతవార్త**

ఆయన ఒకగ్రామ కార్యనిర్వణాదికారి ఆయన చేయాల్సినది ఒక ప్రభుత్వం ఉద్యేగిగా ప్రభుత్వం పనులు చేస్తు జీతము తీసుకుని జీవించాలి . కాని ఆయన ఎక్కడ పని చేసిన ఏదో ఒకటి సాదించాలనే తపన ఉన్న వ్యక్తి ఎక్కడ పని చేస్తున్న ఏ గ్రామంలోనైనా ఏదో ఒక్క ప్రత్యేక మైన పనిచేస్తు అందరి మన్ననలు పొందడము ఆయన ప్రత్యేకత కోవెలకుంట్ల అంటే రాజకీయలకు నాయకులకు పుట్టిన్నిల్లు అలాంటి గ్రామంలో ఆయన వచ్చినప్పటి నుండి ఏదో ఒకటి సాదించాలనే పట్టుదల ఉన్న వ్యక్తి ఈయన.గతంలో ఇక్కడ పారిశుధ్యము అస్తవ్యస్తముగా ఉండేది అలాంటి దానిని అయన వచ్చినప్పటి నుండి అనునిత్యము తెల్లవారుజామున 4గంటల నుండి గ్రామం లో కలియ తిరుగుతూ పారిశుధ్యమును ఒక గాడిలో పెట్టారు. ముఖ్యంగా ప్రభుత్వం అసుపత్రి ,జూనియర్ కాలేజి అవరణములో మరుగు దొడ్డిని తలపించేది అయన రాకతో అక్కడ నేడు పరిశుబ్రతకు మారుపేరుగా నిలిచింది. అయన గతంలో ఒక మారు ఇక్కడ పని చేసి ఇక్కడి రాజకీయాల కారణంలో బదలీపై వెల్లి అక్కడ పదోన్నతి పొంది తిరిగి కోవెలకుంట్లకు ఈఓఅర్డి, ఈఓగా రావడము జరిగింది,అయనే ప్రకాశ్‌నాయుడు. ఈయన రెండవమారు కోవెలకుంట్ల ఈఓగా బాద్యతలు చేపట్టారు. అప్పటి నుండి కోవెలకుంట్ల రూపరేఖలే మారి పోతున్నాయి.మంత్రి బిసి జనార్ధనరెడ్డి ప్రోత్సా హముతో కోవెలకుంట్లను అదర్శ పంచాయితీగా తీర్చిదిద్దుతున్నారు గతంలో ఎన్నడు రాని అదర్శ పంచాయితీగా అవార్డు ఈయన రాకతో ఎంపిక కావడము విశేషము. ముఖ్యంగా గతంలో పని చేస్తున్న సమమంలో స్థానిక సంస్కృత పాఠశాల అవరణములో ఏకంగా దాతల సహకారముతో శ్రీశోణాలింగేశ్వర అలయం నిర్మాణము చేపట్టారు. అయన బదలీ అనంతరము అక్కడ పనులు నిలిచి పోయాయి అయితే రాష్టంలో తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పాటుతో మంత్రి అనుమతితో తిరిగి కోవెలకుంట్లకు ఈఓఅర్డి,ఈఓగా



బాద్యతలు చేపట్టారు. దీనితో శ్రీశోణా లింగేశ్వర అలయం నిర్మాణాలు ఊపుఅందు కుని నేడు అలయన్ని చూస్తే నందరముగా మారిందని చెప్పాలి. అలయానికి వచ్చే భక్తులు అక్కడికెల్లితే ముక్తితో పాటు ప్రశాంతత దొరుకుతుందని తమ అశాబా వాన్ని వ్యక్తం చేస్తునా న్నరు. సహజముగా అలయంలో అ ంటే వివిద రూపాలకు సంబందించిన విగ్రహాలు ఏర్పాటు చేస్తారు .కాని ఈ అలయం అవరణంలో విగ్రహాలతో పాటు పూలమొక్కలు పండ్ల మొక్కలు భక్తులు విశ్రాంతి తీసుకోవడానికి అందమైన పార్కు ఎంతో అహ్లాదకరముగా ఏర్పాటు చేశారు దీనితో అలయాన్ని చూస్తే ఇది దేవాలయమా లేక అందమైన పార్కునా అనే విదముగా పట్టణ ప్రజలను అ కట్టుకుటుంది. దీని అంతటికి కారణము ఒక్క ఈఓ ప్రకాశ్ నాయుడు పట్టుదల కృషి శ్రమ దాగిందని ప్రజలను అయనను హర్శిస్తున్నారు. అయన వల్ల పట్టణము కేంద్రము స్థాయిలో గుర్తింపు రావడమేకాకుండా భక్తులకు అహ్లాదము ఇచ్చే దేవాలయ నిర్మాణము

ఎంతో సందరముగా నిర్మాణము జరుగడము భక్తులను అకట్టుకుటుంది, మొత్తం మీద శబాస్ ప్రకాశ్‌నాయుడు అనే రీతిలో దేవాలయనిర్మాణం చేపట్టారు అందుకు అయనకు అబినందనలు చెప్పక తప్పదు.

# ఫారం భూముల్లో అక్రమ కట్టాలు కూల్చివేతకు ఆదేశాలు- అర్డీఓ



**జూపాడుబంగ్లా,, మే,14 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని తంగడంచ స్టేట్‌సీడ్ ఫారం భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేయాలని ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జూపాడుబంగ్లాలో కర్నూల్-గుంటూరు రహదారికి సమీపంలో వున్న ఫారం భూములు 699,697 సర్వే నెంబర్లలో అక్రమంగా మసీదు, శ్రీ కృష్ణుని దేవాలయల నిర్మాణాలకు కోసం గ్రామస్థులు స్థలాలను అక్రమించుకుని మసీదు నిర్మాణం, దేవాలయ నిర్మాణం కోసం విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, జగనన్న కాలనీలో చర్చి నిర్మాణం కోసం బోర్డు ఏర్పాటు చేయడంతో ఫారం అధికారులు ఆర్డీఓ నాగజ్యోతికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆమె బుదవారం ఆక్రమణకు గురైన ఫారం భూములను పరిశీలించారు. మసీదు నిర్మాణాన్ని వెంటనే కూల్చివేయాలని, దేవాలయ నిర్మాణం కోసం చదును చేసిన జెసిబి యజమానిపై కేసు నమోదు చేయించాలని అదికారులను ఆదేశించారు. చర్చి నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన బోర్డును తొలగించాలని ఫారం అధికారులకు తెలిపారు. అనంతరం ఆమె జెయిన్ ఇరిగేషన్ పరిశ్రమను పరిశీలించారు. పిఎం కుషుమ్ కంపెనీ ఆద్వర్యంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం 10 ఎకరాల భూమి కేటాయించేందు కోసం ఏపిఐసి భూములను కూడా ఆర్డీఓ పరిశిలించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ చంద్రశేఖర నాయక్, ఎంపిడిఓ గోపిక ృష్ణ, డిప్యూటీ తహాశీల్దార్ సత్యదీప్, విఆర్ఓలు సాయిబాబ, మౌలభాష, బాలక ృష్ణ, కార్యదర్శి తిప్పన్న, వ్యవసాయాధికారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సంఖ్యను పెంచండి

### - పీడీ వెంకటసుబ్బయ్య



**గడివేముల, మే14, ప్రభాతవార్త;**

ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని పీడీ వెంకటసుబ్బయ్య టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ప్రతి మండలంలోని గ్రామాల్లో ఇప్పుడు వచ్చే కూలీల కన్నా అదనంగా 50 శాతం మందిని పెంచాలన్నారు. ప్రతి గ్రామంలోని ఫారంపాండ్ కూలీలకు ఉపయోగించుకుని త్వరగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో కంపోస్టు పిట్స్‌కు 70 మంది బెనిఫిషర్స్ ఐడెంటిఫికేషన్ చేయాలన్నారు. ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ తన గ్రామంలోని మంజూరు తీసుకున్న సోప్ పిట్స్ కచ్చితంగా ఈ శనివారంలో పూర్తి చేయాలన్నారు. ప్రతి మండలం హార్టికల్చర్ ఇచ్చిన టార్గెట్‌కు సంబంధించి ఐడెంటిఫికేషన్ చేసి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వాసుదేవగుప్తా, ఏపీఓ వెంకటరమణ, ఈసీలు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# వివాహిత ఆత్మహత్య

**ఉయ్యాలవాడ, మే 14, ప్రభాతవార్తః**



మండల పరిధిలోని ఆర్ పాంపల్లె గ్రామంలో బుధవారం ఏవరు ఇంట్లో లేనిసమయంలో వివాహిత అయిన పొగాకు లలిత అనే ఆమె పేడలో కలిపే రంగును నీళ్ళల్లో కలుపుకొని తాగిచని పోయినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ పాంపల్లె గ్రామంలో 6వ తేది మట్టిమిద్దె కూలీ పొగాకు లలిత భర్త అయిన పొగాకు నారాయణ చనిపోయారు. అతను చనిపోయిన బాధను భరించేకనే పేడలో కలిపే రంగును నీళ్ళకలుపుకొని తాగి చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. లలితకు రెండు నెలల పాప ఉన్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు

# యథేచ్ఛగా అంకిరెడ్డి చెరువును నుంచి మట్టి తరలింపు

### - గిరిజనుల గృహాలకు మట్టితోలడానికి నిబంధనలు



**నంద్యాల, మే 14, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల జిల్లా మహానంది మండలం గాజులపల్లె పంచాయతీలోని అంకిరెడ్డి చెరువును రైల్వే కాంట్రాక్టరు రైల్వే డబ్లింగ్ పనుల నిమిత్తం చెరువును మొత్తం తోడేస్తున్నారు. ఇంతకీ చెరువును తోడుకోవడానికి అనుమతులు ఉన్నాయా? లేక అక్రమంగా తోడేస్తు న్నారా అని సందేహం ఉదయిస్తున్నది. ఒకవేళ అనుమతులు ఉంటే పరిమితులను మించి తోడుకోవచ్చునని అనునమతులు ఇచ్చారా? మండలంలోని ఆర్ఎస్ గాజులపల్లె మంచాయతీలో చెంచుకాలనీలో గిరిజననులకు ఆర్‌డిటి సంస్థ ఆధ ్వర్యంలోగృహాలు నిర్మిస్తున్న విషయం విదితమే. అయితే ఈ గృహాలలో బేస్‌లెవెల్‌కు మట్టిని తోలాల్సి ఉంది. సంబంధిత మండల అధికారులు ఇలాంటి వాటికి అనుమతులు ఇవ్వలేం అన్నట్లుగా వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది.రైల్వే కా ంట్రాక్టరుకు ఇచ్చిన ప్రాధాన్యత మండలంలోని స్థానిక గ్రామాలకు ఎందుకు ఇవ్వలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# వీధి వ్యాపారాలు సర్వేలో పేర్లు నమోదు చేసుకోండి

### : మున్సిపల్ కమిషనర్ ఎం కృష్ణ

**ఆదోని మే 14 ప్రభాతవార్త :**



ఆదోని నగరంలో వీధి వ్యాపారం చేసుకుంటున్నారు వారందరూ కూడా సంక్షేమ కార్యదర్శుల ద్వారా సర్వేలో వారి పేర్లను నమోదు చేసుకోవాలని మున్సిపాలిటీ కమిషనర్ యం కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్‌లో భాగంగా వీధి వ్యాపారుల కోసం స్మార్ట్ స్ట్రీట్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా వీధి వ్యాపారులను గుర్తించి, వారికి గుర్తింపు కార్డు, వెండింగ్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతాయి. మంగళవారం నుండి ప్రారంభమైన ఈ సర్వే ఈ నెల 19 వరకు జరుగుతుందని, వీధి వ్యాపారులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం స్థానికంగా సచివాలయంలో సంక్షేమ కార్యదర్శిని సంప్రదించాలని వీధి వ్యాపారులకు సూచించారు.

# చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్యకేసులో ప్రధాన ముద్దాయితో పాటు ఏడుగురు ముద్దాయిల అరెస్ట్



**ఆలూరు రూరల్, మే 14, ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన చిప్పగిరి-గుంతకల్‌శివారులో గతనెల27న జరిగిన చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్య చేసులో బుధవారం మరో ఏడుగురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు దర్యాప్తు అధికారి, కర్నూలు ఎఎస్‌పి జి.హుసేన్‌పీరా, పత్తికొండ డిఎస్‌పి వెంకటరామయ్యలు తెలిపారు. కర్నూలు రేంజ్ డిఐజి డా.కోయప్రవీణ్, కర్నూలు ఎస్‌పి విక్రాంతపాటిల్ ఆదేశాలమేరకు దర్యాప్తు అధికారి, కర్నూలు ఎఎస్‌పి జి.హుసేన్‌పీరా, పత్తికొండ డిఎస్‌పి వెంకటరామయ్య, ఆలూరు సిఐ రవిశంకర్‌రెడ్డి, చిప్పగిరి ఎస్ఐ శ్రీనివాసులు, హోళగుంద ఎస్ఐ దిలీప్‌కుమార్, ఆలూరు ఎస్ఐ మహబుబ్‌బాషలు కలిసి గుంతకల్లు-బళ్లారి రహదారిపై విడపనకల్ మండలం పెంచలపాడు క్రాస్‌రోడ్ వద్ద బుధవారం ఉదయం ముద్దాయిలను అరెస్టు చేశారు. ఈ హత్యకేసుకు సంబంధించి పచ్చారపల్లినారాయణ, పెద్దన్న, గౌసియా, రాజేష్‌లు ముఖ్య పాత్రపోషించి వారి అనుచరులతో చిప్పగిరి లక్ష్మీనారాయణను హత్య చేసినట్లు ఎఎస్‌పి జి.హుసేన్‌పీరా, పత్తికొండ డిఎస్‌పి వెంకటరామయ్యలు తెలిపారు. ఈ హత్యకేసులో ఇప్పటివరకు 11మంది ముద్దాయిలు నేరంచేసినట్లుగా దర్యాప్తులో తేలిందన్నారు. అరెస్టు చేసిన వారిలో ప్రసు_తం నంద్యాలలో ఉంటున్న ఆలూరు మండలం మెలగపల్లి గ్రామానికి చెందిన మేకలశ్రీనివాసులు, గుంతకల్లులో ఉంటున్న ఆలూరు మండలం చిప్పగిరి గ్రామానికి చెందిన సారాయిపెద్దయ్య అలియాస్ బోయపెద్దన్న, అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం, యం.టి.చెరువుగ్రామానికి చెందిన బోయగోవిందు అలియాస్ దొడ్లగోవిందు, అనంతపురం జిల్లా పాతగుంతకల్‌కు చెందిన బోయరాము, అనంతరపురం జిల్లా పాతగుంతకల్‌కు చెందిన వడ్డెనవీన్, చిప్పగిరి మండలం రాయదుర్గం గ్రామానికి చెందిన జీర్లధనుంజయ అలియాస్ ధర్మ, అనంతపురం జిల్లా గుంతకల్‌మండలం యం.టి.చెరువు గ్రామానికి చెందిన దొడ్డమనోహర్‌లు ఉన్నారన్నారు. ఈకేసులో ముద్దాయిల నేర నేపథ్యాన్ని వారు వివరిస్తూ చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్యకేసులో నేరపూరిత కుట్రకు పాల్పడి పథకం ప్రకారం హత్యలో పాలొ ్గన్న ముద్దాయిలు గౌసియా, రాజేష్, సౌభాగ్యలను మొదటగా అరెస్టు చేసి, తర్వాత పచ్చారపల్లి నారాయణను అరెస్టు చేసిన విషయం విదితమే అన్నారు. కోర్టు ఉత్తర్వులమేరకు అరెస్టుచేసిన ముద్దాయిలను పోలీస్‌కస్టడికి తీసుకుని విచారించగా గుమ్మనూరు గ్రామానికి చెందిన పచ్చారపల్లి నారాయణ అలియాస్ గుమ్మనూరు నారాయణతో పాటు మరికొంతమంది ముద్దాయిలు హత్యలో పాలుపంచు కున్నట్లు దర్యాప్తులో తేలిందన్నారు. మృతుడు చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్యకేసులో ప్రధాన ముద్దాయిలలో ఒకరైన పెద్దన్నను గుంతకల్లులోని మార్కెట్ వద్ద తన అనుచరులతో కొట్టించి అవమానపరచి జైలుకు పంపించారని ముద్దాయి పెద్దన్న అవమానంతో కక్ష పెంచుకుని చిప్పగిరి లక్ష్మీనారాయణను హత్యచేయాలని నిర్ణయించారన్నారు. అనంతరం ముద్దాయి పెదన్నకు ఇతర ముద్దాయిలైన గౌసియా, రాజేష్‌లతో బాగా పరిచయమై వారికి సంబంధించిన వివిధ భూతగాదాల విషయంలో లక్ష్మీనారాయణ జోక్యం చేసుకుని పలుమార్లు ఎస్‌సి ఎస్‌టి కేసులు పెట్టిస్తానని బెదిరించారన్నారు. అదే సమయంలో చిప్పగిరి లక్ష్మీనారాయణతో ఇబ్బందిపడుతున్న పచారపలి ్ల నారాయణలు కలవడంతో అందరు కలిసి ఎలాగైనా లక్ష్మీనారాయణను హత్య చేయాలని కుట్రకు పాల్పడి హత్య చేయడానికి ఎక్కువమంది అవసరం అయినందువల్ల ప్రధాన ముద్దాయిలకు పరిచయం ఉన్న మేకల శ్రీనివాసులు, బోయగోవిందు, బోయరాము, వడ్డెనవీన్, జీర్లధనుంజయ అలియాస్ ధర్మ, దొడ్డమనోహర్‌కు డబ్బులు, ఇంటిస్థలాలు ఇస్తామని ఆశ చూపించి పచ్చారపల్లినారాయణ సూచనలతో గతనెల 27న ఉదయం గుంతకల్లులోని పెద్దన్న ఇంటివద్ద అందరు సమావేశమై ఎవరెవరు ఏ విధంగా పాల్గొనాలో చర్చించుకుని పథకం ప్రకారం ముద్దాయిలలో రాజేష్ మృతుడు చిప్పగిరి లక్ష్మీనారాయణను అనుసరిస్తూ రాగా అప్పటికే మేకలశ్రీనివాసులు, ధర్మలు టిప్పర్‌తో రైల్వే బ్రిడ్జి వద్ద వేచి వుండగా ముద్దాయి రాము మార్గమధ్య ంలో ఉంటూ మృతుడు చిప్పగిరిలక్ష్మీనారాయణ కదలికలు టిప్పర్ డ్రైవర్ మేకల శ్రీనివాసులుకు సమాచారం ఇవ్వగా మిగిలిన ముద్దాయిలు పెద్దన్నతో కలిసి నేరస్థలంలో ఉండగా మృతుడు ఇన్నోవా కారులో రైలే ్వ బ్రిడ్జి స్పీడ్ బ్రేకర్ వద్దకు రాగానే మేకల శ్రీనివాసులు టిప్పర్‌ను అతివేగంగా నడుపుకొంటూ మృతుడిని చంపాలనే ఉద్దేశంతో గుద్దగా మృతుని కారు రోడ్డు ప్రక్కన పడగా వేచి ఉన్న ముద్దాయి పెద్దన్న వెంటతెచ్చుకున్న వేటకొడవలితో, వడ్డెనవీన్‌ఇనుప రాడ్‌తో కారు అద్దాలు పగులగొట్టారన్నారు. వడ్డెనవీన్ ఇనుప పైపుతో మృతుని తలపై కొట్టగా పెద్దన్న కొడవలితో పలుమార్లు నరకగా మిగిలిన ముద్దాయిలు దనుంజయ అలియాస్ ధర్మ, గోవింద్, మనోహర్‌లు నేరస్థలంలో ఉండి చుట్టుప్రక్కల ఎవరు రాకుండ జాగ్రత్త వహించి హత్యానంతరం పరారయ్యారన్నారు. ముద్దాయిలు పెదన్న, వడ్డెనవీన్ హత్యకు వినియోగించిన వేటకొడవలి, ఇనుపపైపు, ముద్దాయిలు బోయరాము, ధనుంజయ అలియాస్ ధర్మలు పారిపోయేందుకు వినియోగించిన ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. హత్యకేసులో బుధవారం అరెస్టు చేసిన ఏడుగురు ముద్దాయిలను పూర్తి ఆధారాలతో అరెస్టు చేశామని వారు తెలిపారు. ఈ అరెస్టులో పత్తికొండ డిఎస్‌పి వెంకటరామయ్య, ఆలూరు సిఐ రవిశంకర్‌రెడ్డి, చిప్పగిరి ఎస్ఐ ఎపి.శ్రీనివాసులు, హోళగుంద ఎస్ఐ దిలీప్‌కుమార్, ఆలూరు ఎస్ఐ మహబుబ్‌బాషలు పాల్గొన్నారు.

# ్ల జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా క్రీడా సామాగ్రి స్పోర్ట్స్‌క్లచ్ చైర్మన్‌కు అందజేత

### : క్రీడాకారులకు అన్ని విదాలుగా ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అందిస్తాం

### : 7 రకాల క్రీడా కిట్లను అందించిన జిల్లా కలెక్టర్



**ఆత్మకూరు,మే14,ప్రభాతవార్త:**

శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు పట్టణంలో స్పోర్ట్స్‌క్లబ్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలకు ఆంధ్రప్రదేశ్ క్రీడా సాధికారిక సంస్థ నుంచి వచ్చిన క్రీడా సామాగ్రి బుదవారం నంద్యాల జిల్లా కలెక్టర్ రాజాకుమారి గనియా చేతుల మీదుగా ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా అందుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహాకారంతో పట్టణంలోని కేవికే స్టేడియంలో వేసవి క్రీడా శిభిరాలను నిర్వహించడం జరుగుతున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ క్రీడా సాధికారిక సంస్థ ద్వారా వచ్చిన 7 రకాల క్రీడా సామాగ్రి అందుకోవడం జరిగిందని వివరించారు. ఇందులో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, బాల్‌బాడ్మింటల్, ఫుడ్‌బాల్, తైక్వాండో బాక్సింగ్ సంబందించిన క్రీడా సామాగ్రి అందించిన జిల్లా కలెక్టర్‌కు, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి, రాష్ట్ర క్రీడా సాధికారిక చైర్మన్ అనిమిని రవినాయుడుకు, రాష్ట్ర పెద్దలకు, స్పోర్ట్స్ క్లబ్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ సెక్రటరి నిమ్మి కృష్ణయాదవ్, జిల్లా క్రీడా అధికారి ఎం.ఎస్.వి రాజు, స్టేడియం శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో మితిమీరిన మాఫియా ఆగడాలు

### - ఇష్టమొచ్చినట్టే దాడులు, బెదిరింపులు



**నంద్యాల, మే 14, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాలలో మాఫియా ఆగడాలు మితిమీరిపోయాయి. ప్రతినిత్యం ఇదేపరిస్థితి సాగుతుంది. ఏమిటని అడిగితే బెదిరింపులు, దాడులు సర్వసాధారణమయ్యాయి. ఇసుక, మొరుసు, మాఫియా అగడాలు అధికంగా ఉన్న మౌనం వహించడం తప్ప ఎవరు నోరు మెదపడం లేదు. కల్పవృక్షం లాంటి కుందూ మొరుసు నేతలకు కోట్లు కురిపిస్తున్నాయి. ప్రభుత్వం మొరుసు ఉచితంగా ఇవ్వాలని ప్రజలు కోరుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. ఇసుక తరహాలో ధర నిర్ణయిస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. మొరుసు అ క్రమంగా రోజు తరలిపోతున్న పోలీస్, రెవెన్యూ, మైనింగ్ అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. అధికారపార్టీ ఒత్తిళ్ల కారణమని తెలుస్తుంది. ప్రభుత్వం కుందూ మొరుసును విక్రయించి ఆడబ్బులతో నంద్యాలను అభివృద్ధి చేయాలని మేధావులు కోరుతున్నారు. మొరుసు విక్రయాలు నెలకు రూ.కోటి ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. లంచాలు, ఖర్చులు పోయిన రూ.50లక్షల ఆదాయం వస్తుంది. మొరుసు వ్యాపారస్తులు అధికారులకు ప్రొటోకాల్ ఖర్చులు ఇస్తున్నట్లు సమాచారం. జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పి, జాయింటు కలెక్టరు, మంత్రి, ఎంపి ఉన్నా మొరుసు విక్రయాలు సాగుతుండటం గమనార్హం.



# హెచ్ఐవిఎయిడ్స్‌పై కళాజాత బృందాల ద్వారా అవగాహన



**కర్నూలు హాస్పిటల్. మే 14, ప్రభాతవార్తః**

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండల ప్రాజెక్టు డైరెక్టర్ అదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం అధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కొరకు కళాజాత బృందాల ద్వారా కర్నూలు జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిలా కుష్టు ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డా.భాస్కర్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం అవరణలో ఈకార్యక్రమాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభిస్తు జిల్లాలో ఎంపిక చేసిన హెచ్ఐవిప్రభావిత ప్రాంతాల్లో 20 చోట్ల ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసందర ్భంగా కార్యక్రమాల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కళాశాల బృందాలకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో హెచ్ఐవి/ఎయిడ్స్ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న సిబ్బంది, ఎన్‌జివోలు, వైద్యశాఖ సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో డెమో శ్రీనివాసులు, ఎయిడ్స్ నియంత్రణ ప్రోగ్రామ్ మేనేజర్ వెంకటరత్నం, మలేరియా విభాగపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసంక్రమిత సక్రమిత వ్యాధుల 3.0 సర్వేను తనిఖీచేసిన ప్రొగ్రామ్ అఫీసర్



**బనగానపల్లె, మే 14, ప్రభాతవార్తః**

మండలంలోని టంగుటూరు ఆరోగ్యకేంద్రంలో టంగుటూరు, కైప, మీరాపురం,తమడపల్లె ఆరోగ్యకేంద్రాలను రా ష్ట్రీయ బాలస్వాస్థ్య ప్రొగ్రామ్ అఫీసర్ డా.కాంతరావు నాయక్ తనిఖీచేశరాఉ. ఇందులో భాగంగా తమడపల్లెలో సంచార చికిత్స కేంద్రాన్ని పరిశీలించారు. డాక్టర్ కాంతరావుతో పాటు టంగుటూరు ప్రాదమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ శివశంకరుడు గ్రామాలను సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా అసంక్రమిత, సంక్రమిత వ్యాదుల 3.0లో భాగంగా సర్వే 100 శాతం చేయాలని అలాగే హైపర్ టెన్షన్ డయాబెటిస్ క్యాన్సర్‌కు సంబంధించిన పరీక్షలను పకడ ్బందిగా చేయాలని అబా ఐడిలు పెంచాలని డాక్టర్లు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆరోగ్యసిబ్బంది, సంచార చికిత్స సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు లో శ్రీ శ్రీ శ్రీ గద్దెరాళ్ళ మారెమ్మ దేవి దేవర వేడుకలు.

**ఎమ్మిగనూరు రూరల్ మే 14 ప్రభాతవార్త :** శ్రీ శ్రీ శ్రీ గద్దెరాళ్ల మారెమ్మ దేవి మహోత్సవ సందర్భంగా పట్టణంలోని స్థానిక అబ్బాస్ టాకీస్ వెనుక ఏడవ వార్డు నందు గల ఎరుకల వీధిలో వెలసిన అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ వై కె. గంగన్న, వై కె. నాగన్న, వై పి. రవి, వై పి. ఉరుకుంద, వై కె.శ్రీను, వై కె. ఎర్ర మారెన్న, వై కె. శ్రీరామ్ రాజు, పోలా వెంకటేష్, పోలా చిన్న నాగన్న, జగన్నాథ్ కమిటీ, సుంకన్న, వై కె, రాఘవేంద్ర, జగన్నాథ్, మోపిలి నాగేష్, సుంకన్న ల ఆధ్వర్యంలో బుధవారం వైభవోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ వై కె. గంగన్న మాట్లాడుతూ మాకు, మా పూర్వీకులకు ఇలవేల్పుగా ఉన్న దేవనకొండ మండలం, శ్రీ శ్రీ గద్దెరాళ్ళ మారెమ్మ దేవి అమ్మవారి ని ఎమ్మిగనూరు లోని మా ఎరుకల వీధిలో ప్రతిష్టించుకోవాలని సంకల్పించి మా ఎరుకల సామాజిక వర్గం తో చర్చించి, అందరి ఆర్థిక, సహాయ, సహకారం తో, అందరి ఐకమత్యం తోనూ 2023లో దాదాపు కోటి రూపాయల వెచ్చించి ఒకే సంవత్సరం లో ఆలయం నిర్మించి, అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేసి, అదే సంవత్సరం అమ్మవారి దేవర మహోత్సవం కూడా వైభవంగా నిర్వహించామని తెలిపారు. అమ్మవారిని ప్రతిష్ట చేసినప్పటి నుండి అమ్మవారి కి ప్రతి ఏటా దేవర మహోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. మంగళవారం రాత్రి పొంగు లొట్టి, అమ్మవారికి ప్రత్యేక పూజలు మొక్కుబడి గా ఉన్న దున్నపోతు ను గ్రామత్సవం నిర్వహించిన అనంతరం అమ్మవారికి బలి కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. అలాగే ప్రతి అమావాస్య రోజు అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతోను, అష్టఐశ్వర్యాలతోను విరాజిల్లాలని అకాక్షించారు.

